# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | మంగళవారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 248 | జూలై 09, 2024 | వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




## దర్యాప్తు జరపాల్సిందే..

దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతున్న నీట్ యూజీ 2024 2024) లో అక్రమాలపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పరీక్షలో పేపర్ లీకైన మాట వాస్తవమేనని అర్థమైందని కోర్టు పేర్కొంది. అయితే, ఇది 23 లక్షల మంది జీవితాలతో ముడిపడిన అంశం కాబట్టి 'నీట్ రీటెస్ట్' విషయాన్ని తాము చివరి అవకాశంగా పరిగణిస్తామని తెలిపింది. నీట్ యూపీ పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం లీకైందని, పరీక్షలో అవకతవకలు, అక్రమాలు జరిగాయని, కాబట్టి ఈ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సుప్రీంకోర్టులో మొత్తం 38 పిటిషన్‌లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. నీట్ పేపర్ లీకైందనే విషయం స్పష్టమైందని, పరీక్ష పవిత్రతను దెబ్బతీసినట్లు రుజువైనా, నేరం చేసిన వారిని గుర్తించలేకపోయినా రీ టెస్టుకు ఆదేశిస్తామని తెలిపింది.

8

- 'నీట్' పేపర్ లీకైన మాట నిజం
- దీనిపై ప్యానల్ తప్పనిసరిగా విచారణ జరపాలని స్పష్టం
- 23 లక్షల మంది జీవితాలతో ముడిపడిన అంశం అయినందున 'నీట్ రీటెస్ట్'ను తాము చివరి అవకాశంగా పరిగణిస్తాం
- లీకైన నీట్ పేపర్ ఎంతమందికి చేరిందో.. ఎలా చేరిందో గుర్తించారా..?
- కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు
- జూలై 10వ తేదీలోగా అఫిడవిట్ దాఖలను చేయాలని స్పష్టం




## సీఈసీకి తెలంగాణ కాంట్రాక్టర్ల మొర!

- 15నియోజకవర్గాల్లో ఓటర్లకు మౌలిక సౌకర్యాలు కల్పించిన కాంట్రాక్టర్లు
- ఆ పనులకు సంబంధించిన రూ.20కోట్లను ఇప్పటి వరకు చెల్లించని సీఈసీ
- ఎన్నికలు ముగిసి 6నెలలు గడిచినా.. ఇంకా బకాయిలు చెల్లించలేదని సరికాదని సీఈసీకి గోడు వెల్లబోసిన కాంట్రాక్టర్లు

## యుద్ధ ప్రాతిపదికన స్కిల్ యూనివర్సిటీలు

- స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై సీఎం సమావేశం
- 23లోపు యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో నివేదిక
- సిటీ ప్రాంగణంలో వర్సిటీ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలి
- యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండేందుకు ఏయే నైపుణ్యాలపై కోర్సులు నిర్వహించాలనేది ముందుగా అధ్యయనం చేయాలి



హైదరాబాద్

రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాలకు ముందే ఈ నెల 23లోపు యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని పరిశ్రమల, విద్యాశాఖల అధికారులతో పాటు పారిశ్రామికరంగ ప్రముఖులకు సూచించారు. వాటిని పరిశీలించి 24గంటల్లో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖలతో సీఎం సోమవారం గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీలో స్కిల్ డెవలప్‌మెంట్‌పై సమావేశమయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు నరేందర్ రెడ్డి



## తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృహత్తర నిర్ణయం
- ఇప్పటికే నిధులు ఖర్చు పెట్టినవి.. అసంపూర్తిగా ఉన్నవి.. గ త ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన సాగునీటి ప్రాజెక్టులను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కీలక నిర్ణయం
- వీటిలో తక్కువ ఖర్చుతో ఎ క్కువ ఆయకట్టుకు సాగునీటిని అందించే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్ర త్యేక దృష్టి



## సెకండ్ లీడర్స్‌కు ప్రాధాన్యం

- ఓటమి బాధ నుంచి పూర్తిగా తేలక ముందే నేతల జంపింగ్ లు ఆ పార్టీకి కొత్త తలనొప్పి
- ఎవరు ఎప్పుడు పార్టీ మరుతారో కూడా తెలియని పరిస్థితి
- గత కొన్ని రోజులుగా ఆ పార్టీలో ఇదే తంతు
- పార్టీలో అసలేం జరుగుతోందో అధినేతకే అంతుచిక్కని రహస్యం గత వారం రోజుల నుంచి కేసీఆర్ ఆయన ఫాంహౌస్ నుంచే దిద్దుబాటు చర్యలు
- ఇకపై పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న యువతకు, నేతలకు ప్రాధాన్యం

హైదరాబాద్

గతేడాది జరిగిన అసెంబ్లీ, ఇటీవలే జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఓటమి బాధ నుంచి పూర్తిగా తేలక ముందే నేతల జంపింగ్ లు ఆ పార్టీకి కొత్త తలనొప్పిని తెచ్చిపెడుతుంది. ఎవరు ఎప్పుడు పార్టీ మరుతారో కూడా తెలియని పరిస్థితి ఏర్పడింది. గత కొన్ని రోజులుగా ఆ పార్టీలో ఇదే

## మెదక్ జిల్లా హావేలి ఘనపూర్ పోలీస్ స్టేషన్ లో ఏసిబి సోదాలు

- కేసు విషయంలో లంచం తీసుకుంటూ ఎసిబి కి పట్టుబడ్డ ఎస్ఐ ఆనంద్ గౌడ్.
- గత నెల 28 తేదీన ఏసీబీ ని ఆశ్రయించిన ఇసుక టిప్పర్ యజమాని




**తెలంగాణ కెరటం స్టేట్ క్రైమ్:**
మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ పోలీస్ స్టేషన్ లో విచారణ కొనసాగిస్తున్న ఏసీబీ అధికారులు విచారణ తర్వాత వివరాలు వెల్లడిస్తామన్న ఏసీబీ అధికారులు.గత నెల 26 నాడు ఇసుక టిప్పర్ ను సీజ్ చేసిన స్పెషల్ పార్టీ పోలీసులు. మెదక్ పట్టణానికి చెందిన పూల గంగాధర్ నుండి 50 వేలు రూపాయలు డిమాండ్ చేసిన హవేలీ ఘనపూర్ ఎస్సై అరవింద్ గౌడ్.గత నెల 28 తేదీన ఏసీబీ ని ఆశ్రయించిన ఇసుక టిప్పర్ యజమాని గంగాధర్ 20 వేలు రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ హవేలీ ఘనపూర్ ఎస్ ఐ ఆనంద్ గౌడ్. ఇతనిపై కామారెడ్డి జిల్లాలో బిక్నూర్ మండలంలో ఇతనిపై అనేక ఆరోపణలు ఉన్నాయని అన్నారు



## మణిపూర్‌కి వచ్చే సమయం లేదు కానీ రష్యాకు వెళ్తారా..

- గతేదాది జరిగిన హింసలో బాధితులను పరామర్శించడానికి ప్రధాని మోదీకి సమయం ఉండట్లేదు
- ఒక్కసారీ మణిపూర్‌కి రాని మోదీ.. విదేశీ పర్యటనకు వెళ్తున్నారని ఎద్దేవా
- గతేదాది కుకీ, మైతేయి తెగలకు జరిగిన హింసలో 200లకుపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు
- మోదీపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు

దుబ్బాక:జూలై08,(తెలంగాణ కెరటం): సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ దివంగత మహా నేత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్"వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ, 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆనాడు రైతుల కష్టాలను గుర్తించి తొలి సంతకం ఉచిత విద్యుత్ పైన డాక్టర్"వైయస్ రాజశేఖర్ రెడ్డి సంతకం చేశారని తెలిపారు. రైతులు తాము పండించిన పంటలను అమ్ముకోవడానికి దళారుల చేతిలో నష్టపోతున్నారని రైతులకు మేలు జరగాలని పండించిన పంటకు మద్దతు ధరతో పాటు గ్రామాలలోనే ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్" వైయస్ రాజశేఖర్ రెడ్డికె దక్కుతుందని తెలిపారు.ఎన్నో సంవత్సరాలుగా నిరీక్షించిన పేదలకు రేషన్ కార్డులు, అలాగే పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రిలో ఐదు లక్షల వరకు ఉచిత వైద్యం అలాగే 108 మరియు 104 వాహనాలను ప్రారంభించి పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేశారని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ "వైయస్ రాజశేఖర్ రెడ్డిదే అని తెలిపారు. అలాగే పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకోవడానికి కాలేజీ ఫీజులను ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా చెల్లించడం ఆనాటి ముఖ్యమంత్రిగా డాక్టర్" వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరిగిందని తెలిపారు. అలాగే రైతులు చాలా కష్టాలలో ఉన్నారని వారి రుణభారం తీర్చలేని స్థితిలో ఉంటే ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని డాక్టర్"వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసిన ఘనత వారికి దక్కుతుందని తెలిపారు. ఎప్పుడు కూడా పేద ప్రజల సంక్షేమం మరియు శ్రేయస్సు కొరకు పనిచేసి అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి డాక్టర్" వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అక్బర్ పేట భూంపల్లి తాజా మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాలా




గౌడ్, బేగంపేట తాజా మాజీ సర్పంచ్ అనసూయ ప్రతాప్, మాజీ టెలికాం రోడ్ నెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు ముత్తంగి భూమయ్య, మహిళా మండల అధ్యక్షురాలు కూతురి సుమలత, మండల సేవా దళ్ అధ్యక్షుడు పాతూరి భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, బాల్తే వెంకటేశం, అక్బర్ పేట గ్రామ అధ్యక్షుడు కూతురి చందు,భూంపల్లి గ్రామ అధ్యక్షుడు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, తాళ్లపల్లి గ్రామ అధ్యక్షుడు వేల్పుల యాదగిరి ముదిరాజ్, చిట్టాపూర్ గ్రామ అధ్యక్షుడు తీగల స్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేర్ పల్లి స్వామి, పార యాదగిరి, కడవెరుగు స్వామి, గడ్డం యాదగిరి, సిద్ధిని రాజు, నగరం నారా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జన్మదిన వేడుకలు



తెలంగాణ కెరటం, జూలై 08, మందమర్రి: స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు బి 1 కార్యాలయంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సో తూకు సుదర్శన్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సుదర్శన్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ఇందిరమ్మ ఇల్లు, ఫీజు రియంబర్స్మెంట్,108 సేవలు అలాగే ఆరోగ్యశ్రీ వంటి పేద ప్రజలకు ప్రవేశపెట్టి న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు నేటికీ మరువలేనివని వైయస్సార్ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కడలి శ్రీనివాస్, ఎండి సుకూర్, జమాల్పురి నర్సోజి,ఆవుల సాయి కృష్ణ,ఏనుగుల బీరయ్య, చేగొండ శంకరయ్య, మూడారపు శేఖర్, సునార్కర్ రాంబాబు,తాడగోని కనకయ్య ,జె రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెద సాగు పద్ధతి వరి పైర్ల పరిశీలన

**- మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి**



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని పలు గ్రామాలలో వెద సాగు చేసే వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి పరిశీలించారు.వారు మాట్లాడుతూ వరిలో విత్తనం వెదజల్లే పద్ధతతో రైతాంగానికి అనేక లాభాలున్నాయి.నారుమడి పద్ధతిలో ఎకరాకు 25%-%30 కేజీల విత్తనం అవసరం ఉంటుందని,నారు పెరగడానికి 30 రోజుల సమయం పడుతుందని,నారు మడికి రూ. రెండువేలకు పైగా ఖర్చవుతుందని,వరినాటు కోసం కూలీలకు ఎకరానికి రూ.5వేల నుంచి రూ. 6వేలు ఖర్చు అవుతుందని,వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేయడానికి ఎకరాకు 8 నుండి 10 కిలోల విత్తనం మాత్రమే అవసరమవుతుందని,కూలీల ఖర్చు అసలే ఉండదని ఒక వ్యక్తి రోజుకి మూడెకరాల వరకు మాట్లాడుతూ విత్తనం వేసుకోవచ్చని అన్నారు.వరిలో మోగి పురుగు ఎక్కువగా ఆశిస్తోందని నారుమడిలో ఆశిస్తే మొక్కలు,పిలక దశలో ఆశిస్తే ఈనిన తరువాత తెల్లకంకులు బయటకు వస్తాయని,ఆలస్యంగా లేకా ముదురు నారు నాటడం,కరువు పరిస్థితులు,తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు ఉండి,సూర్యరశ్మి రోజుకు 07 గంటలు కంటే ఎక్కువ,నత్రజని తక్కువగా వాడటం వలన కాండం బలహీనం కావడం ఈ పురుగు ఆశించడానికి అనుకూలం అని,ముఖ్యంగా యాసంగి వరి పైరులో ఎక్కువగా ఆశిస్తుందని తెలియజేసారు.

కావున రైతు సోదరులు నాటిన 10 నుంచి 15 రోజుల మధ్యలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 4 కిలోలు లేదా బరోజ్ 3 కిలోలు గుళికలు లేదా ఫ్లూబెండమైడ్ గుళికలు 5 కిలోలు లేదా పిప్రోనిల్ 6 కిలోలు గుళికలు 10 కిలోల ఇసుకలో కలిపి తప్పనిసరిగా వేసుకోవాలని,అంకురం నుండి చిరుపొట్ట దశలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.పి 2గ్రా. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 యస్.సి 0.3 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలుపు పిచికారి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రజినీకాంత్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కతీతంగా మహిళా సంఘాలను పటిష్టం చేయాలి.

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు.**





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 8): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలో మహిళా సంఘం సభ్యులు బిజెపి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంసెట్ నాగరాజు మాట్లాడుతూ మండలంలోని బికే తిరుమలాపూర్ బికే లక్ష్మాపూర్ గ్రామాలకు సంబంధించిన మహిళా సంఘం సభ్యులకు తెలియకుండా నాలుగు గ్రామాలకు సంబంధించినటువంటి 86 లక్షల రూపాయలు వాటర్ షెడ్ నిధులను గ్రామ కమిటీలకు తెలియకుండా కొత్త గ్రామ కమిటీలను వేశారని, దీనివలన చాలా కమిటీల సభ్యులకు అన్యాయం జరుగుతుందని మహిళలు రోడ్డు ఎక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సమాఖ్య ఏపిఎం గ్రామాలకు వెళ్లి గ్రామసభను ఏర్పాటు చేసి గ్రామసభలో కమిటీల నిర్ణయం చేసిన ఆ కమిటీ ఆధారంగా వాటర్ షెడ్ నిధులు ఇవ్వాలని , అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఈ విషయమై తక్షణమే జోక్యం చేసుకుని మహిళా సమైక్య అధికారులకు ఆదేశాలు జారీ చేసి దొంగతనంగా వేసిన కమిటీలను రద్దుచేసి గ్రామసభ ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. మహిళా సంఘాలకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని హెచ్చరించారు. మహిళా సమాఖ్య అధికారాలను పిలిపించి ఏపీ ఎంతో ఫోన్లో మాట్లాడించడం జరిగిందని అన్నారు. గురువారం రోజు ఆ నాలుగు గ్రామాలకు వచ్చి గ్రామ కమిటీలను వేస్తామని ఎన్టీఆర్ జిల్లా మహిళా సంఘం సభ్యులకు తెలిపారు.

గురువారం రోజు సమస్య పరిష్కారం కాకపోతే శుక్రవారం రోజు మండలంలోని మననూరు శ్రీశైలం హైవేను దిబ్బ అన్న చేస్తామని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాసులు, బంగారు శ్రీను, మాజీ సర్పంచ్ దేశ జయపాల్ నాయక్, తిరుమలాపూర్ గ్రామానికి చెందిన నారమ్మ గౌరమ్మ, లింగం,మహిళా సంఘం అధ్యక్షులు ఉమాదేవి నారమ్మ, బౌరమ్మ, పోచమ్మ, శైలజ ,జ్యోతి ,బయమ్మ, జయరాం లింగం పాల్గొన్నారు.

# ప్రమాద బీమా చెక్కు అందించిన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 8): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండల పరిధిలోని కొండనాగుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఉడుతనూరి సునీల్ కుమార్ తండ్రి ఉడుతనూరి నరసింహ గత రెండు నెలల క్రితం కరెంటు షాక్ కు గురై మృతిచెందగా బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన రూ.2 లక్షల చెక్కును సోమవారం హైద్రాబాద్ లో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కుటుంబ సభ్యులకు అందజేశారు .ఈ కార్యక్రమంలో బల్మూర్ మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ చింత చందు, జిబిఆర్ యువసేన మండల అధ్యక్షులు సుల్తాన్, నిరంజన్, సుధాకర్ గౌడ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆబ్కారి సి.ఐ ఇంద్ర ప్రసాద్ కు వినతి పత్రం అందజేసిన. మందమర్రి మహిళలు.



తెలంగాణ కెరటం.మందమర్రి టౌన్,జూలై 08: మందమర్రి పట్టణంలోని 3వ జూన్,2వ జోన్,ఎమ్మెల్యే కాలనీలలో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న గంజాయిని అమ్ముతున్న వారిని పట్టుకుని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని,అలాగే గుడుంబా తయారీ,అమ్మకం కూడా జోరుగా సాగుతుందని తద్వారా యువత చెడు వ్యసనాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఎవరైతే గంజాయి,గుడుంబా అమ్ముతున్నారో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి అబ్కారి అధికారి సిఐ ఇంద్ర ప్రసాద్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బత్తుల సరిత,కడారి శ్రీలత,దసరపు సమతా పాల్గొన్నా

# నూతన బైపాస్ రోడ్డు వల్ల రామాయంపేట పట్టణానికి ఆర్థికంగా నష్టం

- పాత బైపాస్ తో ఆర్థిక వనరులు మంట కలిశాయి.
- పట్టణాన్ని ఆర్థికంగా దెబ్బతీయొద్దని వెంటనే బైపాస్ ను ఆపాలని వినతి పత్రం.
- ప్రజావాణిలో వినతి పత్రం ఇచ్చిన వ్యాపార, వాణిజ్య సంస్థల నాయకులు.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 8: బైపాస్ రోడ్డును రామాయంపేట 44 జాతీయ రహదారి మార్చి ఏర్పాటు చేయడం వల్ల రామాయంపేట మండలం పట్టణం ఇప్పటికే 30 శాతం ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా వ్యాపార వాణిజ్య సంస్థలు దుకాణ సముదాయాలు ఎలాంటి లాభాలు గిరాకీ లేకుండా నష్టపోతున్నాయని సోమవారం రామాయంపేట ప్రజావాణిలో తహసిల్దార్ రజిని కుమారి కి వ్యాపార వాణిజ్య సంస్థ చెందిన పెద్దలు తెలిపారు.

మళ్లీ ఇప్పుడు మరో బైపాస్ ను ఎలుక తుర్తి వరకు వేసే ప్రణాళిక ఆపివేయాలని లేకుంటే ఇప్పటివరకు 30 శాతం వ్యాపార వాణిజ్య ఆర్థికంగా నష్టపోయిన రామాయంపేట మండలం పట్టణం కళావిహీనం కావడమే కాకుండా ఆర్థికంగా నిండా మునిగిపోతుందని వారు ఆరోపించారు వెంటనే వెలుకతుర్తి బైపాస్ రోడ్డు ను రామయంపేట పైనుండి పోకుండా ఆపివేయలని వ్యాపారం వాణిజ్య సంస్థలు రైతులు ఎంఆర్ఓకి ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో ఎర్రం నాగరాజు,దోమకొండ శ్రీనివాస్,దోమకొండ రాములు,తోట కిరణ్, ఎనిశెట్టి అశోక్, దోమకొండ వెంకటి, పటేరి రవీందర్, అల్లాడి వెంకటేష్,వినయ్ సాగర్, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# 'జాతీయ స్ఫూర్తి సేవరత్న అవార్డుకు ఎంపికైన డాక్టర్ పేట భాస్కర్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,08 : జాతీయ స్థాయిలో సామాజిక ఉద్యమాలకు ఊపిరిగా నిలుస్తున్న కోరుట్ల పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజాసంఘాల జేఏసీ,అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ జాతీయ స్థాయిలో 'భారతీయ స్ఫూర్తి సేవ రత్న%-% అవార్డుకు ఎంపికయ్యారు. ముప్పై సంవత్సరాల క్రితం అప్పటి కరీంనగర్ ఉమ్మడి జిల్లా బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ గా ప్రారంభమైన పేట భాస్కర్ ప్రస్థానం బహుజన ఉద్యమాలతో పాటు జాతీయ సామాజిక నేత మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్ర నాయకుడిగా ఎదిగారు. అక్షర జ్ఞానమే ఆయుధమంటూ 'ప్రజాదండోర' పత్రిక సంపాదకులుగా, సామాజిక, ప్రజా ఉద్యమాలతో పాటు తెలంగాణ ఉద్యమంలో సైతం ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా క్రియాశీలకంగా వ్యవరించారు. స్థానికంగా కోరుట్ల రెవెన్యూ డివిజన్ సాధించడంలో ప్రధాన భూమిక పోషించారు. ప్రస్తుతం రాజ్యాంగ రక్షణే లక్ష్యంగా ప్రజలను అప్రమత్తం చేస్తూ జాతీయ స్థాయిలో చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నందుకు గాను సోషల్ సర్వీస్ కేటాగిరిలో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి ఈ మద్యనే డాక్టరేట్ అవార్డు కూడా పొందారు. ఇప్పుడు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో సంస్థ నుండి జాతీయ స్ఫూర్తి సేవరత్న అవార్డు దక్కింది. సంస్థ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ఆద్వర్యంలో ఈనెల 13,న హైదరాబాద్ సరస్వతీ పరిషత్ ఆడిటోరియంలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు అందుకోనున్నట్లు పేట భాస్కర్ తెలిపారు.

## ఆరోగ్యకరమైన చిరుతిళ్లపై శ్రద్ధ

భారతీయుల్లో ఆరోగ్యకరమైన చిరుతిళ్లపై శ్రద్ధ పెరుగుతోంది. ఆహార పదార్థాల కల్తీ ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో.. ప్రజల ఆహార ఎంపికలను తెలుసుకొనే లక్ష్యంతో ప్రముఖ స్నాక్స్ తయారీ సంస్థ 'ది హెల్దీ స్నాకింగ్ రిపోర్ట్-2024' నివేదికను సిద్ధం చేసింది.

ఇందుకోసం దేశవ్యాప్తంగా దాదాపు 6 వేల మందిని సర్వే చేసింది. లేబుళ్లను చదివే 73 శాతం మందిలో 93 శాతం మంది ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల వైపు మళ్లడానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పింది.

# ఎంపీటీసీ బాలరాజు సేవలు అభినందనీయ



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 08 : ఎంపీటీసీ గూడూరు బాలరాజు సేవలు అభినందనీయమని పోతిరెడ్డి పల్లి గ్రామస్తులు తెలిపారు. ఎంపీటీసీ బాలరాజు గ్రామానికి చేసిన సేవలను గుర్తిస్తూ సోమవారం ఆ గ్రామ పంచాయతీ వద్ద శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం పూల మొక్కను అందించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిపిఐ మండల నాయకులు కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామానికి ఎంపీటీసీగా 70 లక్షల నిధులు తెచ్చి గ్రామ అభివృద్ధికి పాటుపడ్డారని, ఆయన చేసిన సేవలను కొనియాడారు.

ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గూడూరు బాలరాజు మాట్లాడుతూ.. పోతిరెడ్డిపల్లి గ్రామానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత, బట్టు మోహన్ రెడ్డి, సిఏలు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 8): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో సోమవారం దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ వర్ధంతి వేడుకలను పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు పేద బడుగు, బలహీన, వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి ప్రజల మన్ననాలు పొందిన ఏకైక నాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని రెండు రూపాయల కిలో బియ్యం, ఆరోగ్యశ్రీ పథకం, రైతు రుణమాఫీ, పేద ప్రజల దృష్టిలో పెట్టుకొని ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన గొప్ప నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వారి పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం ఎంతో అదృష్టవంతులుగా భావిస్తున్నామన్నారు వారి అడుగుజాడల్లో నడవాలని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కంకణబద్ధులై వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసుమండల పార్టీ అధ్యక్షులు నరసయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాశన్న యాదవ్, ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీ, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘురాం, గౌరీ శంకర్, సుశీల, కొండూరు శేఖర్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీవర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదర్, మాజీ ఎంపీపీ రామనాథం, మాజీ ఎంపిటిసి రాములు, అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సాదిక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నెలసరి సెలవులపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రుతుక్రమ సెలవులు మంజూరు చేయడం వల్ల మహిళలు ఉద్యోగావకాశాలు కోల్పోయే అవకాశం ఉందని అభిప్రాయపడింది. వారి శ్రామిక శక్తి కూడా తగ్గిపోతుందని పేర్కొంది. ఈ మేరకు రుతుక్రమ సెలవుల కోసం దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ధర్మాసనం కొట్టివేసింది. ఈ సమస్యపై పాలసీని రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించాలని కేంద్రానికి సూచించింది.

# కాలనీ పోకుండా చూడాలి.

**- బాధితులను ఆర్థికంగా ఆదుకోవాలి.**

**- రామయంపేట ప్రజావాణి కార్యక్రమంలో తహసిల్దార్ రజిని కుమారికి వినతిపత్రం అందజేసిన మాజీ ఎంపిటిసి నాగులు.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 8: మెదక్ నుండి అమాయంపేట వరకు నిర్మిస్తున్న రోడ్డులో తొనిగండ్ల గ్రామం బీసీ కాలనీ కి చెందిన వారి ఇల్లు రోడ్డులో పోకుండ ఆపడం గురించి తమరితో మల్లన్న గారి నాగులు మాజీ ఎంపీటీసీ సభ్యుడు తొనిగండ్ల గ్రామం మెదక్ నుండి రామాయంపేట వరకు నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణంలో మా గ్రామానికి చెందిన వెనుకబడిన తరగతుల కులానికి చెందిన 16 మంది వ్యక్తుల ఇండ్లు రోడ్డు నిర్మాణంలో తొలగించబడతాయని ఇంటి యజమానులకు నిర్మాణ కంపెనీ వారు అధికారులు నోటీసులు ఇవ్వడం జరిగింది మా యొక్క మనవి ఏంటంటే రోడ్డు నిర్మిస్తున్న సంస్థకు అధికారులకు మా యొక్క సూచన ఎక్కడైతే ఇల్లు కూల్చాల్సి వస్తదో అక్కడ రోడ్డుకు ఎడమవైపు ఖాళీ స్థలం ఉన్నందున రోడ్డు అలైన్మెంట్ను ఎడమవైపుకు షిఫ్ట్ చేసి బాధితులను కాపాడాలని బాధితులందరూ కూడా బీదవారైనందున తమరిని వేడుకుంటున్నాము ఇలా రోడ్ అలైన్మెంట్ ఎడమవైపుకు మార్చినట్టు అయితే స్మశాన వాటిక నుండి గ్రామ ఎంట్రన్స్ లోకి వెళ్లే వరకు రోడ్డు కూడా ఎలాంటి వంకరలు లేకుండా స్ట్రెయిట్ గా నిర్మించే అవకాశం ఉన్నది. మా పేదల యందు దయ తలచి తమరు మోకా మీదికి వచ్చి పరిశీలించి మా పేదవారికి తగిన న్యాయం చేస్తారని భావిస్తూ తమరిని కోరుతున్నాము రోడ్డు నిర్మాణంలో ఇల్లు కోల్పోతున్న వారి వివరాలు. బోయిని రాజమణి భర్త మల్లయ్య, చాకలిఆంజనేయులు తండ్రి కిష్టయ్య, చాకలి నరసింహులు తండ్రి కిష్టయ్య,పిట్ల కమలవ్వ భర్త నారాయణ, పిట్ల నర్సవ భర్త శంకరయ్య,కట్లే నాగయ్య తండ్రి బలరాం,కయ్య సిద్ధ రాములు తండ్రి తండ్రి పోచయ్య, మైసం గల అనిల్ తండ్రి పెంటయ్య,పోచయ్య తండ్రి బాలయ్య,మైసంగల విక్రమ్ తండ్రి బాలయ్య , పిట్ల అరుణ భర్త భూపాల్,బీసు ప్రవీణ్ తండ్రి స్వామి. ఆటిగారి ప్రభాకర్ తండ్రి దాసయ్య,.శివరంలు తండ్రి నాగయ్య బాలయ్య తండ్రి పోచయ్య,పుర్ర రాములు తండ్రి ఎల్లయ్య ఇండ్లకు సంబంధించి కలెక్టర్ తో మాట్లాడి వీరిని కాపాడాలని మాజీ ఎంపీటీసీ సభ్యుడు నాగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకరయ్య ఆమెను కోరారు.

# ఇంటింటా ఇన్నోవేషన్ ఆవిష్కరణలను వాట్సప్ ద్వారా పంపాలి,






తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 8): స్థానిక సమస్యలను పరిష్కరించే దిశగా ఇంటింటా ఇన్నోవేషన్ ఆవిష్కరణలను రూపొందించి వాట్సప్ ద్వారా పంపాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. సోమవారం ఐడీఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఇంటింటా ఇన్నోవేషన్ ఆవిష్కరణ ప్రచార గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పలు ఆవిష్కరణల ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలు, స్థానిక సమస్యలు పరిష్కరించే దిశగా తదితర అంశాల ఆవిష్కరణలను రూపొందించి ఆగస్టు 3వ తేదీ వరకు దరఖాస్తు చేసేందుకు అవకాశం ఉన్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రదర్శన యొక్క అవిష్కరణపై రెండు నిమిషాల నిడివి గల వీడియో, ఆవిష్కరణ నాలుగు ఫోటోలు, 100 పదాలతో ఆసక్తి గల ఔత్సాహికులు 91006-78543 నెంబర్‌కు వాట్సప్ ద్వారా వృత్తి, ఊరి పేరు, జిల్లా పేరుతో వివరాలను పంపించాలన్నారు. ఆవిష్కరణలు ఆగస్టు 3లోగా పంపాల్సివుందని కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు దరఖాస్తు చేయుటపై సమాచారం క్షేత్రస్థాయి వరకు చేరవేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇ డిస్టిక్ మేనేజర్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పట్టణంలో దుకాణాలు హొటల్ లోని కుమ్మరంగా తనిఖీలు.







తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 8: మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మెదక్ పట్టణంలో సోమవారం విస్తృతంగా తనిఖీలు చేయడం జరిగింది. అందులో భాగంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ,హనీ బేకరీ,పాపాలాల్ స్వీట్ హౌస్ ,మాయ బేకరి , పానీ పూరి అమ్మే వారి దగ్గర తనిఖీలు చేసి అపరిశుభ్రంగా ఉన్నటువంటి ఆహారాన్ని , ఫ్రిడ్జ్ లలో నిల్వ ఉంచినటువంటి ఆహారాన్ని మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడుతున్న వారికి మొత్తంగా 17 వేల 500 రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్ మాట్లాడుతూ వర్షాకాలంలో రోగాలు సంభవించే అవకాశాలు ఉన్నందువలన తిను బండరాలు తయారు చేసే ప్రదేశాలు పొడిగా ఉండాలని తయారు చేసే వారు కూడా తలకు హెడ్ క్యాప్ మరియు చేతులకు గ్లౌస్లు చేతులు ఎప్పటికప్పుడు డెటాల్ లేదా సబ్బుతో హ్యాండ్ వాష్ చేసుకొని పరిశుభ్రంగా తినుబండారాలు తయారు చేయాలని గడువు ముగిసిన ఆహార పదార్థాలు గానీ కూల్ డ్రింకులు గాని తీసివేయాలని త్రాగే నీరు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని త్రాగే నీరు అపరిశుభ్రంగా ఉన్నట్లయితే టైఫాయిడ్ జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రజా ఆరోగ్యానికి హాని కలిగించే ఎటువంటి చర్యలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ తనిఖీలలో శానిటరీ- ఇన్స్పెక్టర్ మహేష్ , జవాన్లు- శ్యాం శ్రీనివాస్, శేఖర్, శీను, కిరణ్, కిషన్ మున్సిపల్ సిబ్బంది లక్ష్మణ్ ,రాజశేఖర్, శ్రీను, కిషోర్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో 9వ వార్షికోత్సవ వేడుకలు..

**- గణపతి హోమం, అభిషేకం, కలుష పూజ, మహాపడి పూజ, భోజనప్రసాదాలతో..**



కాప్రా / జవహర్ నగర్, జూలై 8 (తెలంగాణ కెరటం): జవహర్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ అయ్యప్పస్వామి దేవాలయంలో 9వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యంగా గణపతి హోమం, అభిషేకం, కలుష పూజ, మహాపడి పూజ, భోజన ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మేయర్ శాంతికోటేష్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్తా, మాజీ సర్పంచ్ [redacted] గుండా బిక్షపతి, నరేష్, సుధాకర్ గౌడ్, శ్రీమాన్ నారాయణ, దేవేందర్ రెడ్డి, శ్రీనాథ్, రెడ్ షర్టు మహేష్ గుప్తా, కిరణ్, సిద్దేశ్వర్, పాండురంగం, పూజారిరాజు, పండు, బాలరాజ్, రాజశేఖర్, రాజు, నర్సింహా పెద్ద [redacted]

# ప్రజావాణిలో దరఖాస్తుల వెల్లువ

**- సత్వరమే పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు.**



మేడ్చల్ మల్కాజిగిరి / జులై 8 (తెలంగాణ కెరటం):మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్ భవనంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ ఓ హరిప్రియతో కలిసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో (124) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వనమహోత్సవం క్రింద అధికారులు వారికి నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటడానికి పూర్తి చేయాలన్నారు. రూరల్, గ్రామ పంచాయతీలలో మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటే కార్యక్రమం అధికారులు చేపట్టాలన్నారు. జిల్లా కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో బయోమెట్రిక్ విధానాన్ని త్వరలో అమలు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# వైయస్సార్ సేవలు చిరస్మరణీయం

**- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**



వనపర్తి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేగారెడ్డి

తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి జూలై 8: దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు కాంగ్రెస్ పార్టీలో చిరస్మరణీయంగా ఉంటాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సోమవారం సందర్భంగా హైదరాబాద్ మాదాపూర్ లో గల అయ్యప్ప సొసైటీలోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు ఎనలేనివని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం, నిరుపేదల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి కేంద్రంలోనూ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు సురేష్ నాయక్ ప్రేమ్ యాదవ్ డి నాగేష్ వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సాయి చరణ్ రెడ్డి, తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రజావాణి' ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 8): ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించటంలో అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి ప్రజావాణి సమావేశ మందిరంలో నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి స్వయంగా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజలు వివిధ శాఖల్లో సమస్యల పరిష్కారానికి మొత్తం 68 ఫిర్యాదులు అందాయని, వాటిని పరిష్కరించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అడిషనల్ కలెక్టర్ కే. సీతారామారావు,సిపిఓ భూపాల్ రెడ్డి, ఏవో చంద్రశేఖర్ లు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఈజీఎస్ పనులపై సమీక్ష సమావేశం

**- నూతన జాబ్ కార్డులు, కొత్త పనుల పై చర్చ.**





తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూలై 8): నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం వెల్టూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పై సోమవారం గ్రామ పంచాయితీ కార్యాలయం ముందు గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో గత సంవత్సరం జరిగిన ఉపాధి హామీ పని పై మూడు రోజులు పాటు ఇంటింటి సర్వే నిర్వహించి గ్రామ సభ నిర్వహించారు. అదేవిధంగా నూతన జాబ్ కార్డు లు, కొత్త పనులపై చర్చించారు.

1).గ్రామంలో నూతన జాబ్ కార్డులు ఇవ్వాలని కోరడం జరిగింది.

2).రైతుల పొలాల్లో లెవెలింగ్ చేయడం అందరికీ పారదర్శకంగా చేయాలని,

3).పశువుల షెడ్డు విషయం ఏర్పాటుపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో %ణ౯ా% అధికారి అశోక్ గారు, టెక్నికల్ అసిస్టెంట్ సింగోటం, పంచాయితీ కార్యదర్శి ఉమాశంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్, మరియు అంగన్ వాడి టీచర్స్ రజిత, వేదవతి, గ్రామస్తులు మాజీ సర్పంచ్ లింగమయ్య, వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి, నాగార్జున, గుద్దటి బాలరాజు, గోస్కే బాలరాజు, ఉప్పరి బాలరాజు, శ్రీశైలం , మల్లేష్, మహేష్, బాలస్వామి, జంగయ్య, సాలయ్య, సయ్యద్, ఉషేందర్, శ్రీశైలం, జంగయ్య, సైదులు, నాగరాజు, సాయి, తిరుపతి రెడ్డి, సత్యనారాయణ , కృష్ణయ్య.. తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూలై 8: మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో దివంగత నేత, స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైయస్ 75 వ జయంతి సందర్భంగా స్థానిక మెదక్ చౌరస్తాలో వైఎస్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసిన నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేశారని, ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య శ్రీ పథకం అమలు చేశారని, 108 వాహనాన్ని ప్రారంభించిన నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. నిరుపేద విద్యార్థుల కోసం ఫీస్ రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు నాగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు విప్లవ కుమార్, సుంకోజ్ దామోదర్, ఎలిశెట్టి అశోక్, బైరం కుమార్, అల్లాడి వెంకటి, బొట్ల బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: సోమవారం ఉదయం ఐ.డి ఒ సి ప్రజావాణి హాల్లో, జడ్పీ సీఈఓ యాదయ్యతో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా వెనువెంటనే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఫిర్యాదులను పరిష్కరించి ఆన్లైన్ లో నమోదు చేయాలని, పరిష్కారం కాని వాటికి ఉన్నతాధికారులకు, లేదా సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణికి మొత్తం 50 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో అన్ని జిల్లా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**- బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్ వినతిపత్రం**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,08 : కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, కోరుట్ల బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షుడు ఎల్లాల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు పైబడినా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడం దురదృష్టకరమన్నారు. మెనూ పోస్టులో పేర్కొన్న విధంగా కాకుండా సబ్ కమిటీలు, అభిప్రాయాల పేరుతో కాలయాపన చేయడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. రెండు లక్షల రూపాయల వ్యవసాయ రుణమాఫీ విషయంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 200 రోజులు గడుస్తున్నా, ఈ ప్రభుత్వం ఇంకా రైతులను గందరగోళ పరుస్తూనే ఉందని, రుణమాఫీ కాని కారణంగా బ్యాంకుల్లో రైతులు అపరాదుల లాగా తలవంచుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు అందిస్తామన్న ఆర్థిక తోడ్పాటు విషయంలో ఈ ప్రభుత్వం ఇంకా నోరు మెదపకపోవడం దుర్మార్గమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పంటల బీమా అమలు చేయకుండా రైతులను ఇబ్బందులు పాలు చేసింధని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని గొప్పలు చెప్పిన రాష్ట్ర సర్కారు నేటికీ ఆ దిశగా కార్యచరణ చేయకపోవడం శోచనీయమని తెలిపారు. బిజెపి కిసాన్ మోర్చా రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన అన్ని హామీలను ఎటువంటి ఆంక్షలు లేకుండా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను సంఘటిత పరిచి ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు. 02 లక్షల రూపాయల వ్యవసాయ రుణమాఫీ, 15 వేల రూపాయల రైతు భరోసా, 15 వేల కౌలు రైతు భరోసా, 12 వేల వ్యవసాయ కూలీ హామీ, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి కోరుట్ల పట్టణ శాఖ అధ్యక్షులు బింగి వెంకటేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేని నరేష్, ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్, జిల్లా నాయకులు ఇందూరు తిరుమల వాసు, పిసరి నరసయ్య, కస్తూరి లక్ష్మీనారాయణ, పట్టణ మాజీ అధ్యక్షుడు చిరుమల్ల ధనంజయ్, తోట లింగారెడ్డి, తునికి భాస్కర్, ముల్క ఉపాధ్యక్షులు, ఎర్ర రాజేందర్, ముల్క ఆంజనేయులు, పోతుగంటి శ్రీనివాస్, మేకల గణేష్, చెట్లపల్లి ఓం ప్రకాష్, గోనెల రాజశేఖర్, రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పురపాలక నూతన చైర్మన్ ను సన్మానించిన అచ్చంపేట టౌన్ మొబైల్స్ యూనియన్ సభ్యులు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 8): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపాలిటీ లో అవిశ్వాసం తీర్మానంలో నెగ్గి పురపాలక చైర్మన్ పదవి చేజిక్కించుకొన్న కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ చైర్మన్ గా ఎన్నికై, శనివారం చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన గార్లపాటి శ్రీనివాసులునీ సోమవారం పట్టణ మొబైల్ షాప్ యూనియన్ ఆధ్వర్యంలో షాప్ యజమానులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూల బొక్కే తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు నేతాజీ, ఉపాధ్యక్షులు ఎండి గౌస్ పాష, శ్రీకాంత్, రవి, రాజేష్, సంతోష్, వెంకటేష్, కిరణ్, నవీన్, గణేష్ తది తరులు పాల్గొన్నారు.

# మన చుట్టూ ఉన్న స్థానిక సమస్యలను సులభంగా పరిష్కరించే నూతన ఆవిష్కరణ



తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేటివ్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించే 'ఇంటింటా ఇన్నోవేటర్' కార్యక్రమానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. సోమవారం ఐడిఓసీ లోని కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏం నగేష్ తో కలిసి 'ఇంటింటా ఇన్నోవేటర్ 2024' 6వ ఎడిషన్ గోడపత్రిక ఆవిష్కరించారు. సాధారణ జీవనవిధానంలో వయసుతో సంబంధం లేకుండా వృత్తి, వ్యాపారాల్లో ఎదురయ్యే సమస్యలు, సవాళ్లను తమ స్వీయ ఆలోచనల ఆధారంగా స్థానికంగా ఉన్న పరికరాలతో నూతన వస్తువులను రూపొందించి ప్రదర్శించడమే దీని ఉద్దేశ్యమని తెలిపారు. జిల్లాలోని అన్ని వర్గాలలో ఉన్న ఆవిష్కర్తలు వారి అద్భుతమైన ఆలోచనలు మరియు ప్రాజెక్టులను ఇందులో సమర్పించవచ్చని అన్నారు. ఈ ఏడాది వచ్చిన ఆవిష్కరణలు అన్నింటిలో, గొప్ప ఆవిష్కరణలకు ఆగస్టు 15న అవార్డు ప్రదానోత్సవం ఉంటుంది. ఈ ఏడాది కార్యక్రమంలో సరికొత్తగా ఇన్నోవేషన్ మిత్ర పేరుతో ప్రత్యేక నిపుణుల్ని నియమించినట్లు చెప్పారు. మూడు నెలల కాలానికి (జులై–సెప్టెంబర్ 2024) వీరు ఆన్–గ్రౌండ్ సమన్వయకర్తలుగా పనిచేసి, జిల్లా అధికారులు, ఎన్జీఓలు, పౌర సమాజ సంస్థలు మరియు గ్రామీణ ప్రజలతో సహా విభిన్న వాటాదారులతో నిమగ్నమవడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. జిల్లాలోని ఔత్సాహికులైన ఆవిష్కర్తలు 100 పదాలతో తాము రూపొందించిన ఇన్నోవేటర్ వివరాలు, నాలుగు ఫొటోలు, 2 వీడియోలు, ఆవిష్కర్త పేరు, వయస్సు, వృత్తి, గ్రామం, జిల్లా పేరుతో ఆగస్టు 3వ తేదీ లోపు 9100678543 నెంబర్కు వాట్సప్ ద్వారా పంపాలని కోరారు. ఇందుకు సంబందించి మరింత సమాచారం కోసం వాణి బుద్దవరపు, తెలంగాణ రాష్ట్ర ఇన్నివేటివ్ సెల్ పీఆర్ మేనేజర్, **pr-tsic@telangana.gov.in** 9441191829 ను సంప్రదించగలరు.

కార్యక్రమంలో ఇన్నోవేటివ్ సెల్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కమలయపల్లి పాఠశాలలో నోట్ బుక్స్ పెన్నులు అందజేత




తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 08: చేర్యాల పట్టణంలోని పెద్దమ్మగడ్డ యూపీఎస్ పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న డి.రాకేష్ రెడ్డి తమ స్వగ్రామమైన కమలాయిపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు నోట్ బూక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామస్తులు రాకేష్ రెడ్డిని అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటిన ఏబీవీపీ నాయకులు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,08 : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 76,వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఏబీవీపీ నాయకులు సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కోరుట్ల నగర కార్యదర్శి మాడవేణి సునీల్ మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా విద్యార్థుల కోసం నిరంతరం అనేకమైన ఉద్యమాలు నిర్వహిస్తూ, నిత్యం సమాజం సమాజం కోసం, దేశం కోసం పాటుపడే ఏకైక విద్యార్థి సంస్థ ఏబీవీపీ అని కొనియాడారు. జాతి పునర్ నిర్మాణమే లక్ష్యంగా అనేక మంది విద్యార్థులను దేశభక్తి, జాతీయత భావం వైపు నడిపిస్తూ, కేవలం ఆందోళనత్మక కార్యక్రమాలకే పరిమితం కాకుండా నిర్మాణాత్మక కార్యక్రమాలు సైతం నిర్వహిస్తూ ప్రత్యేక సమాజానికి మరింత దగ్గరగా నిత్యం విద్యార్థి సమాజ శ్రేయస్సు కోసం ఏబీవీపీ పాటు పడుతుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో సైతం ఏబీవీపీ కీలక పాత్ర పోషించిందని అన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సుమారు 60 లక్షల సభ్యత్వాలతో ప్రపంచంలో అతి పెద్ద విద్యార్థుల సంస్థగా ఏబీవీపీ అవతరించిందని తెలిపారు. ఇలాంటి సంస్థలో పనిచేయడం గర్వంగా ఉందని అన్నారు. అనంతరం విద్యార్థులతో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎస్ విభాగ్ కన్వీనర్ మామిడిపల్లి పవన్, నగర సంయుక్త కార్యదర్శి మహాదేవ్, ప్రణయ్, నితీష్ కుమార్, రాకేష్, పవన్, విష్ణువర్ధన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా ఇన్నోవేటర్ వెళ్లి వచ్చింది






తెలంగాణ కెరటం,ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూలై 8: తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ఆవిష్కర్తలను వెలికితీసే "ఇంటింటా ఇన్నోవేటర్" కార్యక్రమం మళ్ళీ మీ ముందువచ్చింది.

గ్రామీణ ఆవిష్కర్తలు సాధికారత కల్పించడం లక్ష్యంగా ఇంటింటా ఇన్నోవేటర్ ప్రతి శాఖ నుంచి ఇంటింటా ఇన్నోవేటర్ ఒక ఆవిష్కరణ తప్పనిసరిగా ఉండాలి.రూపొందించే ఆవిష్కరణ ఆర్థికపరమైన, సమర్థవంతమైన అందరి మెప్పు పొందేలా ఉండాలి ఏ సమస్యపై మీరు పరిష్కారం కనుగొన్నారో వాటి పూర్తి వివరాలు 100 పదాలలో రాసి మాతో పంచుకోండి.తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ కు ఆ ఆవిష్కరణ పూర్తి వివరాలు పంపించగలరు.తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం యొక్క ప్లాగ్షిప్ ప్రోగ్రామ్ అయిన 'ఇంటింటా ఇన్నోవేటర్ 2024' 6వ ఎడిషన్ ను జిల్లా కలెక్టర్ (పేరు) కరపత్రాలు ప్రారంభోత్సవం. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ఆవిష్కరణ వెలికి తీసి ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం మళ్లీ మీ ముందుకు వచ్చిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 'ఇంటింటా ఇన్నోవేటర్ 2024' 6వ ఎడిషన్ ను కమిటీ సభ్యులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది లానే ఈ ఏడాది కూడా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఆవిష్కర్తలు ధరకాస్తు చేసుకునే సమయం వచ్చేసిందన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రామ్ ఆరేళ్లగా విజయవంతంగా సాగుతోందని. 2019లో ప్రారంభించిన ఆ కార్యక్రమం ద్వారా ప్రతి వ్యక్తిలో దాగి ఉన్న ఆలోచనలు వెలికితీసి ఆవిష్కరణలుగా మార్చి సమాజంలోని సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ప్రతి ఏటా జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమమైన ఆవిష్కర్తలు, ఆవిష్కరణలను ఎంపిక చేసి బహుమతులు అందించే కార్యక్రమానికి ఈ ఏడాది ఆగస్టు 5 ఆఖరి తేదీ ప్రకటించింది అన్నారు. ప్రతి వ్యక్తిలో దాగి ఉన్న ఆలోచనలను వెలికితీసి.. వాటిని ఆవిష్కరణలుగా మార్చి సమాజంలోని సమస్యలనుపరిష్కరించడం దీని యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. గ్రామీణ ఆవిష్కర్తలు సాధికారత కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్న ఈ కార్యక్రమం తెలంగాణ అంతటా ఆవిష్కరణల కోసం పెంపొందించే వాతావరణాన్ని సృష్టించేందుకు అంకితభావంలో కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ అన్నారు. ఇంటింటా ఇన్నోవేటర్ 2024 ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా విస్తృత ప్రేక్షకులను చేరుకునే దశగా మిగిలిపోతుందన్నారు. గ్రామీణ ఆవిష్కర్తలను సాధికార పరచడంపై దృష్టి సారించి,ఈ కార్యక్రమం 33 జిల్లాలన్నింటినీ కవర్ చేయాలని, 3000లకు పైగా ఎక్కువ గ్రామ పంచాయతీలతో నిమగ్నమవ్వాలని మరియు 1 కోటికి పైగా గ్రామీణ ప్రజలతో అనుసంధానించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ప్రస్తుతం 2024 ఎడిషన్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తులను స్వీకరిస్తుందని చెప్పారు. ఈ ఏడాది కార్యక్రమంలో సరికొత్తగా జిల్లాకు ఒకరి చొప్పున –33 మంది యువ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమిస్తుంది అన్నారు.ఇన్నోవేషన్ మిత్రాలుగా. మూడు నెలల కాలానికి (జులై–సెప్టెంబర్ 2024) ఆన్–గ్రౌండ్ సమన్వయకర్తలుగా పనిచేసే ఈ మిత్రాలు, జిల్లా అధికారులు, ఎన్జీఓలు, పౌర సమాజ సంస్థలు మరియు గ్రామీణ ప్రజలతో సహా విభిన్న వాటాదారులతో నిమగ్నమవడంలో కీలక పాత్ర పోషిస్తారు అని వివరించారు. ఏడాది వచ్చిన ఆవిష్కరణలు అన్నింటిలో, గొప్ప ఆవిష్కరణలు అన్నింటికీ ఆగస్టు 15న అవార్డు ప్రధానోత్సవం ఉంటుందని చెప్పారు.33 జిల్లాల్లోని స్థానిక కలెక్టరేట్లో ఆగస్టు 15వ తేదీన ప్రదర్శనను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.మన చుట్టుపక్కల, ఇళ్లు, విద్యాలయాలు, వ్యవసాయం, ఇతర సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఆవిష్కరణలు చేయాలన్న.. ఇప్పటికే ఉన్న వస్తువుల్లో కొన్ని మార్పులు చేర్చి కొత్త వాటిని కూడా రూపొందించవచ్చని అన్నారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, గృహిణులు, రైతులు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు ఎవరైనా పాల్గొనవచ్చు అని చెప్పారు మీ ఆవిష్కరణకు సంబంధించిన పూర్తి వివరాలు, ఆవిష్కరణ వివరాలు ఆరు వాక్యాలు మరియు రెండు నిమిషాల వీడియోతో పాటు, మీ పేరు, ఊరు, మండలం, జిల్లా, చదువు, వృత్తి, వయస్సు మరియు లింగం వివరాలు ఈ నెంబర్ కి o919100678543 వాట్సాప్ చెయాలని, ఈ ఆగస్టు 15న జిల్లా కలెక్టర్ సమక్షంలో ఆన్లైన్లో ప్రదర్శింపబడతాయని ఈ క్రింది సమాచారం ఉండేలా చూసుకోండి: పేరు,వయసు, ఫోటో, వృత్తి, గ్రామం, మండలం, ఆవిష్కరణ పేరు, 100 పదాలలో ఆవిష్కరణ వివరణ, ఆవిష్కరణ యొక్క నాలుగు చిత్రాలు (హై రిజల్యూషన్), ఆవిష్కరణ యొక్క విధులను ప్రదర్శించే రెండు వీడియోలు. మీ వివరాలు పంపించేందుకు ఆఖరి తేది ఆగస్టు 3, 2024 గమనించగలరని చెప్పారు ఇతర వివరాల కొరకు .వాణి పి.ఆర్ మేనేజర్ తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్

**pr-tsic@telangana.gov.in**

సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు,డిఆర్డిఓ పిడి శ్రీనివాస రావు,జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వైయస్సార్ జయంతి శుభాకాంక్షలు.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 8: డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఉత్సవాలను టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్ ఆధ్వర్యంలో రామాయంపేట పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమందలు వేసి తెలంగాణని వారు ఈ సందర్భంగా వైయస్సార్ చేసిన సేవలు గురించి ఆయన వైఎస్ఆర్ ను మననం చేసుకుంటూ మెదక్ జిల్లా రామాయంపేట నియోజకవర్గంకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి. ఎంతో ప్రత్యేక అనుబంధం ఉన్నది. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని రామయంపేట్ నుంచి ప్రారంభించడం జరిగినది. ప్రజా ప్రథము కార్యక్రమం కూడా రామయంపేట్ నుంచి ప్రారంభమైంది.

వీటికి నేను గ్రామ సర్పంచిగా అధ్యక్షతగా వహించడం నాకు నా రామయంపేట కు గర్వకారణం అన్నారు.

108 %ు 109 అంబులెన్సును రామయంపేట్ నుంచి ప్రారంభం చేయడం జరిగినది. ప్రజల తో ప్రత్యక్షంగా సంబంధాలను పెట్టుకోవాలని రచ్చబండ కార్యక్రమం ప్రారంభం చేయాలని ప్రయత్నం చేయడం జరిగినది. ప్రతి రోజు ప్రత్యక్షంగా వందల మందిని కలుస్తుండేవారు నేను రామయంపేట అభివృద్ధి పనుల కోసం సుమారుగా 50 సార్ల కంటే ఎక్కువగా వైఎస్ఆర్ ని ప్రత్యక్షంగా కలవడం జరిగినది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మేజర్ గ్రామపంచాయతీల వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాష్ట్రం మొత్తం పర్యటించి రాష్ట్రంలో గ్రామ పంచాయతీ కి ఉన్న ఎన్నో సమస్యలు ముఖ్యంగా గ్రామపంచాయతీ లకు ఉచితంగా కరెంటు ఇవ్వడం లాంటి సమస్యలు మరియు గ్రామ పంచాయతీ భవనాలు లేని గ్రామాలకు భవనాలు మంజూరు చేయించడం గురించి అప్పుడు చర్చించడం జరిగినది. మన గౌరమ అప్పటి ఎంపీ సిరిసిల్ల రాజయ్య ద్వారా గ్రామ పంచాయతీలకు ఉచితంగా కరెంట్ సప్లై చేయడానికి జీవో జారీ చేపించడం జరిగినది. స్వర్గీయ మాజీమంత్రి వర్యులు ఫరీదోద్దీన్ స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే నారాయణఖేడ్ కృష్ణారెడ్డి మాజీ మంత్రి గీతారెడ్డి మాజీ ఉప ముఖ్యమంత్రి ప్రస్తుతం మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ అప్పటి నాయకులు అందరూ మాకు ప్రత్యక్షంగా పరోక్షంగ సహాయ సహకారాలు అందించడం జరిగింది. వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి రైతుల గురించి ప్రజల గురించి అనునిత్యం పరి తపించే వారు ఆయన కృషి మరువలేనిది రైతు రుణమాఫీ ని రైతులకు ఉచిత విద్యుత్తు ఆయన నాయకత్వంలోనే ఉచితంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇవ్వడం జరిగినది. దశాబ్ద కాలం తర్వాత మళ్లీ కాంగ్రెస్ పార్టీ రైతులకు రుణమాఫీ చేయడం జరగబోతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని రామచంద్రరావు సంతోషం వ్యక్తం చేశారు.

# కామారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించిన మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 8: కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా మాట్లాడుతూ, అక్కడున్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు తరగతి గదులు హాస్టల్ వసతులు ఎలా ఉన్నాయి అడిగి తెలుసుకున్నారు మెడికల్ కళాశాల చుట్టుపక్కల ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ అధికారులకు చెప్పడం జరిగింది అలాగే మంచినీటి సౌకర్యాలు కూడా అందిస్తామని చైర్ పర్సన్ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, వెంకటేశ్వర్లు, ఎస్సై, రవీందర్ పర్వేజ్, కౌన్సిలర్ వనిత రామ్మోహన్ జవాన్ వేణు, పాల్గొన్నారు

# జిల్లా ఎస్పీ డాక్టర్ బాలస్వామి ఆధ్వర్యంలో ప్రజావాణి.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూలై 8: మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ .బాలస్వామి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారంపరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. ఈ కార్యక్రమంలో మెదక్ మండలం జానకంపల్లి గ్రామానికి చెందిన చరణ్ తన తల్లితండ్రి మరణించినారని నా తల్లి తండ్రులు ఒక ఎకరం పది గుంటలు భూమి కొని పట్టా చేసుకోలేదని నా తల్లి తండ్రులు మరణించినారని ప్రస్తుతము మేము కాస్తులోనే ఉన్నామని అయినప్పటికి మాకు అట్టి పొలం అమ్మిన వారు ఈ పొలం మాదే అని దౌర్జన్యం చేస్తున్నారని కావున వారి పై చట్టపరమైన చర్య తీసుకుని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని మెదక్ రూరల్ సి.ఐ కి సూచనలు చేయటం జరిగింది.అలాగే కామారెడ్డి జిల్లా పిట్లం గ్రామానికి చెందిన హన్మంత రెడ్డి కి పెద్ద శంకరంపేట మండలం తిరుమాలపూర్ గ్రామ శివారులో సర్వే నెంబర్ 261/ఉనందు 0–1250 గుంటల భూమిని తమ తాతల ద్వారా వంశపారంపర్యంగా వచ్చిందని ఈ భూమిలో మా పూర్వీకుల నుండి ప్రస్తుతం వరకు మేమే కబ్జాలో ఉన్నామని ఇట్టి భూమిని పెద్ద శంకరంపేట గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా మా భూమిని కబ్జా చేసి అట్టి భూమిలో బేస్మెంట్ వరకు నిర్మాణాన్ని చేపట్టినారని కావున వారిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని అల్లాదుర్గ్ సి.ఐ గారికి సూచనలు చేయటం జరిగింది.

# రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన జుక్కల్ ఎమ్మెల్యే




తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జులై 8: కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు శనివారం నాడు జరిగిన జన్మదినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జూకల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు కుజన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జూకల్ ఎమ్మెల్యే తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రికి మరియు జుక్కల్ నియోజకవం ప్రజలకు కాంగ్రెస్ నాయకులకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# వైయస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూలై 8): దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా సోమవారం హైదరాబాద్ సీఎల్పీ ఆఫీసులో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సీఎల్పీ ఆఫీసులో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్భంగా ఆ మహానేతకు ఘన నివాళులు అర్పించడం జరిగిందని,ప్రజల ముఖ్యమంత్రిగా ఆ మహానాయకుడు అమలు చేసిన సంక్షేమ పథకాలు ఆయనను పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిపిందని స్మరించుకున్నారు.

# ఎంపీ సురేష్ షెట్కర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాసుల బాలరాజ్

తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జులై 8: రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్గా కాసుల బాలరాజ్ నియామక ఉత్తర్వులు రావడంతో సోమవారం ఎంపీ సురేష్ శెట్కార్ ను హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజును శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని దానికి నిదర్శనమే కాసుల బాలరాజుకు కార్పొరేషన్ చైర్మన్ పదవి కట్టబెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి, నగేష్ శెట్కార్, మాజీ జడ్పిటిసి ప్రదీప్ పటేల్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు ఆధ్వర్యంలో ప్రజావాణి..



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 8: సోమవారం మెదక్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు పాల్గొని ప్రజల నుండి వినతులు తీసుకున్నారు. ప్రజావాణికి ఫిర్యాదుదారులు, అధికారులు అయ్యారు.

# చీర్ల చందర్ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి

తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఉత్సవాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరు కలిసి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో పథకాలు అందించడం జరిగింది రూపాయికి కిలో బియ్యం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ హాస్పటల్లో పేదలకు ఉచిత వైద్యం అందించిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందని వక్తలు పేర్కొన్నారు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు 104 అంబులెన్స్ ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు అందుతుంది అంటే ఆరోజు డాక్టర్ వైయస్సార్ జలయజ్ఞం పేరుమీద తను తవ్వించిన కాలువల ద్వారానే పంటలు పండుతున్నాయి విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పేరుమీద నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి చెందుతుంది రైతులకు లక్ష రూపాయలు ఒకటే విడతలో మాఫీ చేసిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డికి దక్కుతుంది ఇలా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎన్నో పథకాలు పేదలకు అందించి ప్రజల్లో దేవుడయ్యారు అలాంటి మహా నాయకుడి జయంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ఉన్నంతవరకు కొనసాగిస్తాం వైయస్ చేసిన సేవలు ప్రజలకు ఎప్పుడు మరిచిపోరు వైయస్ రాజశేఖర్ రెడ్డిని ఈనాటికి ప్రజలు మర్చిపోలేదు ఎప్పుడు ప్రజల గుండెల్లో ఉండే నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు మరియు వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త మార్కెట్ కమిటీ చైర్మన్ వనపర్తి మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్స్ మాజీ కౌన్సిలర్స్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ వికలాంగుల మత్స్యకార సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ సేవాదళ్ అన్ని వార్డుల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది



# మెదక్ పార్లమెంట్ ఓటర్ల కృతజ్ఞత సభ.

**– ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ రఘునందన్ రావు.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 8: నర్సాపూర్ లో మెదక్ పార్లమెంట్ ఓటరు మహాశయులకు కృతజ్ఞత సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీధర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌన్సిలర్ గోడ రాజేందర్, నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ రమణ రావు ముదిరాజ్, బిజెపి రాష్ట్ర నాయకుడు రఘువీరా రెడ్డి,కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్,కౌన్సిలర్ ఎరుకల యాదగిరి,కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్ ,ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్న రమేష్ గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్ద రమేష్ గౌడ్, అసెంబ్లీ కో కన్వీనర్ సతీష్ యాదవ్, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ రాజేందర్,జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు మల్లేష్, నర్సాపూర్ నియోజకవర్గ మండల అధ్యక్షుడు ఉపాధ్యక్షులు,వివిధ మోర్చా లా అధ్యక్షులు ఉపాధ్యక్షులు ,శక్తి కేంద్రం ఇన్చార్జులు ,బూత్ అధ్యక్షులు, బీజేవైఎం అధ్యక్షులు ఉపాధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ లో జరుగు 28 వ ద్వైవార్షిక మహాసభను జయప్రదం చేయండి,



తెలంగాణ కెరటం, జూలై 08, మందమర్రి: సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ మందమర్రి యూనియన్ కార్యాలయంలో ఉదయం పది గంటలకు ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా యాదగిరి సత్తయ్య అధ్యక్షులు పాల్గొని వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు, తేది 14.07.2024న శ్రీరాంపూర్ లో జరుగు 28వ ద్వైవార్షిక మహాసభలకు ప్రారంభకులుగా బండి సంజయ్ కుమార్ కేంద్ర హోమ్ సహాయ మంత్రివర్యులు, ముఖ్య అతిథిగా కొత్త కాపు లక్ష్మారెడ్డి బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్,జబీసీసీఐ సభ్యులు,అతిథులుగా సుధీర్ గురుడే ఏ బి కె ఎం ఎస్ ప్రధాన కార్యదర్శి, ఆశిష్ మూర్తి సీఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, తూర్పు రామ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తెలంగాణ స్టేట్ బిఎమ్ఎస్, రామ్మోహన్ సంఘటన కార్యదర్శి తెలంగాణ స్టేట్ బిఎంఎస్, మహాసభలను జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేసినారు, నూతన బొగ్గు గనుల సాధింపునకు వేలం పాటలో సింగరేణి యాజమాన్యం పాల్గొనాలని, తద్వారా నూతన గనులను సాధించుకునే దిశలో కృషి చేయుటకు పరిష్కారం దొరుకుతుందని తెలిపినారు, రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు 28 వేల కోట్ల రూపాయలను వెంటనే సింగరేణి సంస్థకు చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు, కార్మికుల ఆదాయ పన్ను ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపేనా చెల్లిస్తున్న కోట్లాది రూపాయల నుండి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సింగరేణి సంస్థ కార్మికులకు ఆదాయ పన్ను రియంబర్స్ మెంట్ చెల్లించాలని డిమాండ్ చేసినారు, ఇండియా మాదిరిగా హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసినారు, ఢిల్లీలో జరిగిన అపెక్స్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం సింగరేణిలో మిగులు క్వార్టర్స్ ను నామినల్ రెంటల్ ద్వారా కాంట్రాక్ట్ కార్మికులకు అలాట్ మెంట్ చేయాలని విజ్ఞప్తి చేసినారు ఈనెల 14వ తేదీన శ్రీరాంపూర్ లో జరుగు 28వ ద్వై వార్షిక మహాసభలను జయప్రదం చేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేసినారు,ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ జిల్లా కార్యదర్శి మద్దూరి రాజు యాదవ్, చెట్టి వీరన్న, మారెల్లి అంబేద్కర్, సూరం సంపత్, ఎం కుమార్, అచ్చ ప్రదీప్, చంద్రగిరి శ్రీనివాస్, కే కిరణ్ కుమార్, కే నరేష్, డి.అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుతో సూడి గేదె మృతి



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 08 : పాము కాటుతో సూడి గేదె మృతి చెందిన సంఘటన చేర్యాల మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. బాధిత రైతు పోలోజు శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. మేత మేపి రోజువారీ మాదిరిగానే తన వ్యవసాయ బావి వద్ద కట్టేసి ఉన్న సూడి గేదెను సోమవారం ఉదయం వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చూడగా పాము కాటుతో మృతి చెందినట్లు తెలిపారు. సుమారు 80వేల నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. ఆ బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

# వికలాంగులు హక్కుల కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలి.

**– కేబినెట్ సమావేశంలోనే ఇచ్చిన హామీకి కట్టుబడి ముఖ్యమంత్రి వికలాంగుల పింఛన్లు 6000 లకు పెంచాలి**

**– కొమ్ము చెన్నకేశవులు మహాజన్ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు**



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగుల హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం, 6000/- వేల ఫించన్ సాధన కోసం, వికలాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల పోరాట సమితి వనపర్తి జిల్లా సదస్సును ఏర్పాటు చేయడం జరుగుతుంది వికలాంగుల హక్కుల పోరాట సమితి నూతన కమిటీల నిర్మాణాలు, గ్రామ స్థాయిలో వికలాంగుల ఉద్యమాన్ని బలోపేతం చేయడం, వారి హక్కుల సాధన కోసం మరో పోరాటానికి సిద్దం చేయడానికి తీసుకోవాల్సిన. కార్యాచరణపై చర్చించడం జరిగింది పెన్షన్ బకాయిలు వెంటనే చెల్లించాలి ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే మరో ఉద్యమం తప్పదు ఈనెల 25న వికలాంగుల సంఘాలతో సమావేశం మందకృష్ణ మాదిగ ఏడు నెలల నుంచి వృద్దులు వికలాంగులు వితంతువులు ఒంటరి మహిళలు పెన్షన్లు అదే నెల నుంచి పెన్షన్ పెంపు ఎందుకు అమలు చేయలేదని నిన్న ప్రెస్మీట్లో మందకృష్ణ మాదిగ తెలిపారు ఈ అంశాల మీద వనపర్తి జిల్లా కేంద్రంలో వికలాంగుల సభ్యులను అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ వాళ్ళ ఇబ్బందులను సమస్యలను తెలుసుకుంటు జిల్లా వికలాంగుల విభాగాన్ని సమన్వయం చేయడం కోసం గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నూతన కమిటీలను నిర్మించడం కోసం సమన్వయ కమిటీని నియమించి జూలై 02న జిల్లా కమిటి వేయాలని “కవాతు” విజయవంతం కోసం భాగస్వామ్యం కావాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడవలి భాస్కర్ ఎస్సీ ఉప కులాల రాష్ట్ర కార్యదర్శి నాగశేసు చెన్నయ్యజి తదితరులు పాల్గొన్నారు

# మెదక్ జిల్లా హావేలి ఘనపూర్ పోలీస్ స్టేషన్ లో ఏసిబి సోదాలు.

**– కేసు విషయంలో లంచం తీసుకుంటూ ఎసిబి కి పట్టుబడ్డ ఎస్ఐ ఆనంద్ గౌడ్.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 8.మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ పోలీస్ స్టేషన్ లో విచారణ కొనసాగిస్తున్న ఏసీబీ అధికారులు విచారణ తర్వాత వివరాలు వెల్లడిస్తామన్న ఏసీబీ అధికారులు.గత నెల 26 నాడు ఇసుక టిప్పర్ ను సీజ్ చేసిన స్పెషల్ పార్టీ పోలీసులు.మెదక్ పట్టణానికి చెందిన పూల గంగాధర్ నుండి 50 వేలు రూపాయలు డిమాండ్ చేసిన హవేలీ ఘనపూర్ ఎస్సై అరవింద్ గౌడ్.గత నెల 28 తేదీన ఏసీబీ ని ఆశ్రయించిన ఇసుక టిప్పర్ యజమాని గంగాధర్ 20 వేలు రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ హవేలీ ఘనపూర్ ఎస్ ఐ ఆనంద్ గౌడ్.

# మున్సిపల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన గార్లపాటి శ్రీనివాసులను సన్మానించిన



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 8): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ మున్సిపల్ చైర్మన్గా నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ ని సోమవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సన్మానించారు. అచ్చంపేట నగర అభివృద్ధి కోసం శక్తివంతనా లేకుండా పనిచేస్తారని నమ్మకతో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ నగర పంచాయతీ చైర్మన్ గార్లపాడు శ్రీనివాసుని నియమించడంలో కృషి చేశారని అన్నారు.

ఈ సందర్భంగా శ్రీనివాసులు ఎన్నిక కోసం కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ ,కాంగ్రెస్ నాయకులు ముత్యాలు ,కౌన్సిలింగ్ గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతిలో చెరువు శిఖం కబ్జా

**– కబ్జా నుండి కాపాడాలని కాంగ్రెస్ నాయకుల వినతి**



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 08 : చేర్యాల మండలంలోని నాగపురి గ్రామ శివారులో నల్ల పోచమ్మ చెరువు శిఖం భూమిని రియల్ ఎస్టేట్ కబ్జాదారుల నుండి కాపాడాలని కోరుతూ నల్ల పోచమ్మ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చేర్యాల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గూడెపు మహేష్, డైరెక్టర్ ఆరుట్ల వినీత్ లు మాట్లాడుతూ.. నాగపురి గ్రామ రెవెన్యూ శివారులో 22 ఎకరాల 2 గుంటల భూమిలో ఎఫ్ టీఎల్ పరిధిలో 13 ఎకరాల భూమి ఉన్నదని, గతంలో రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పర్యవేక్షణలో ఉమ్మడి వరంగల్ మెదక్ అసిస్టెంట్ డైరెక్టర్ సమక్షంలో చేర్యాల, జగదేవపూర్ తహసిల్దార్ లు , నాగపురి, తీగల్ నర్సాపూర్ గ్రామాల ప్రజా ప్రతినిధులు కలిసి చెరువు శిఖం భూమిని ఎఫ్ టి ఎల్ హద్దులు నిర్ణయించి పంచనామా చేసి ఏప్రిల్ 2014సంవత్సరంలో ఆర్సి నంబర్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఎఫ్టిఎల్ పరిధిలో ఉన్న 13 ఎకరాల భూమిని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కన్నేసి అక్రమంగా కబ్జా చేసి ప్లాట్లు కొట్టి ఇంటి నిర్మాణాలు చేపట్టారని పేర్కొన్నారు. నల్ల పోచమ్మ దేవస్థాన చెరువు శిఖం భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ పాలకవర్గం సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఆరుట్ల వినీత్, వెంకటస్వామి, విజయలక్ష్మి, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంరక్షణ తోనే భావి తరాలకు భవిష్యత్తు

తెలంగాణ కెరటం, జూలై 08, మందమర్రి సింగరేణి సంరక్షణతోనే భావి తరాలకు భవిష్యత్ అంటూ రెవల్యూషన్ భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలోని సి.ఇ.ఆర్ క్లబ్ కేంద్రంలో ఆదివారం సాయంత్రం కోల్ బెల్ట్ యూనియన్ నాయకులు, కార్మిక సంఘాలు, వివిధ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీనియర్ పాత్రికేయులు హనుమండ్ల రవేందర్ అధ్యక్షత వహించగా ఎండి మునిర్, పోతుల పరంధామ్ కుమార్ వక్తలుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో గోదావరిఖని, శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల కార్మిక సంఘాల నాయకులు ప్రతినిధులతోపాటు టీబిజిక్స్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, ఒరుగొండ రాజశేఖర్, సి.ఐ.టి.యూ రాష్ట్ర జనరల్ సెక్రటరీ నాగరాజు గోపాల్, అల్లి రాజేందర్, ఏ. సారయ్య, కొమరయ్య, జి సంపత్, ఏ రవి కుమార్, దుర్గం మల్లేష్ (ఏఐటీయూసీ ), ఎండి. జఫ్ఫార్ (ఐ ఎఫ్ టి యు ), జి అంజయ్య(టి ఎస్ యు ఎస్ ), జైపాల్సింగ్(టి ఎస్ యు ఎస్ ), జి రమేష్(ఐ ఎఫ్ టి యు ), ఎం. రామయ్య (సీఐటీయూసీ ), ఆర్. రామస్వామి(సీఐటీయూ ),డి. శంకర్ రావు (ఐ ఎన్ టీయూసీ ), జె. శ్రీనివాస్ (హెచ్ ఎం ఎస్ ), వి శివ (ఎస్ టి వెల్ఫేర్ ) టి.మల్లేష్, మహేందర్ లు పాల్గొని ప్రసంగించారు. కోల్ బెల్ట్ ప్రాంతం కోసం గతంలో నర్సింగరావు ఎంతో కృషి చేశారని గుర్తుచేసుకున్నారు. పాలకుల స్వార్థ ప్రయోజనాల కోసం సింగరేణి డైరెక్షన్'ను ఓపెన్ కాస్ట్ లా వైపు మళ్లిస్తున్నారని, ఎస్ టి పిపి లో పని చేసే అవకాశాలను స్థానికులు ఇవ్వకుండా నాన్ లోకల్ వాళ్ళుతో చూపించడం. జరుగుతోందని, అండర్ గ్రౌండ్ లోపల కంటెన్ మిషనరీ యంత్రాలను సైతం గుతాదారులకు ఇవ్వడం జరుగుతున్నది అని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్, హరీష్ రావులు ఉపరితల గనుల పేరుతో ఊర్లను బొందల గడ్డలుగా మారుస్తే ఊరుకోమని అవసరమైతే ఉరివేసుకొని చస్త అన్న మాటలు ఉట్టి మాటలే అని రాష్ట్ర ఏర్పాటు కోసం కార్మికులను వాడుకుని పాపం ముట్టకట్టుకుందని అన్నారు. 4 సంవత్సరాల నుండి బొగ్గు బ్లాక్ ల వేలం ప్రారంభించారని సింగరేణి సంస్థ 1889లో పురుడు పోసుకుందని ఇప్పటి వరకి ప్రైవేటికరన జరగలేదని అన్నారు. 1956లో కేంద్ర భాగస్వామ్యం 51% రాష్ట్ర భాగస్వామ్యం 49% జరిగినదని సింగరేణి సంరక్షణ కోసం కార్మిక సంఘాల చేసే ప్రతి కార్యక్రమంలో రెవల్యూషన్ యూత్ భాగస్వామ్యం కావాలని కోరారు. దశాబ్దం నారా కాలంగా కోల్ బెల్ట్ పరిస్థితి దినదినం గండంగా మారిందని అందుకు ప్రధాన కారణం పెరిగిపోతున్న నిరుద్యోగం పేదరికంతో ఈ ప్రాంత మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని మండిపడ్డారు. నల్ల నెల నుండి వచ్చిన వ్యక్తులు ఎమ్మెల్యేలు, మంత్రులు, నాయకులగా ఎదిగిన ఇక్కడ యువకుల పరిస్థితి నిరుపేదరికంలోకి నెట్టి వేయబడిందనీ స్పష్టం చేశారు. నిన్నటికి నిన్న జరిగిన ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సభలు సమావేశాల్లో సింగరేణి ఊసే లేదని అన్నారు. మా బొగ్గు బ్లాక్స్ మాకు ఇవ్వాలని ప్రచారం కోసం ప్రకటనలు చేయడం తప్ప సింగరేణి సంస్థ కోసం పోరాటం చేసేందుకు పాలకులు ముందుకు రాలేకపోతున్నారని అన్నారు. పేరుకు తండ్రి ఉద్యోగం కుమారుడికి లేదా కుమార్తెకు వచ్చిన కుటుంబంలో మిగిలిన వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని అనేక కుటుంబాల మధ్య నిత్యం జరుగుతున్న బాధాకరమైన విషయం అన్నారు. బీహార్ రాష్ట్రంలో నితీష్ కుమార్ హయాంలో ఒకే దఫాలో ఐదు లక్షల ఉద్యోగాలు ఇచ్చారని తెలంగాణ రాష్ట్రంలో మాత్రం యువతకు



ఎడమ చేతి చూపించారని అన్నారు. నల్ల నెల నుండి ఢిల్లీ నోయిడా దాకా సకల జనుల సమ్మెతో సింగరేణి కార్మికులు అగ్గిరాజేసి రాష్ట్రాన్ని సాధించి రాజకీయ నాయకుల చేతిలో పెట్టమని గుర్తుచేస్తూ అదే సమ్మె పోరుతో భవిష్యత్ తరాల కోసం సింగరేణిని కాపాడుకుంటామని అన్నారు. ఇది కార్మికుల సమస్యగానో సింగరేణి సంస్థ సమస్యగానో చూడకుండా ఇది మనిషి మనుగడకు ముప్పును తెచ్చిన జేటిలమైన సమస్యగా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. పాత బొగ్గు గనులను ఓపెన్ కాస్ట్ చేయడంలో చూపాల్సిన శ్రద్ధ కొత్త బొగ్గు గనులను ఓపెన్ కాస్ట్ చేయడం కోసం ప్రభుత్వాలు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి అని అన్నారు. 135 ఏళ్ళ చరిత్ర కలిగిన సింగరేణికి మనుగడ లేకుండా పోతే చూస్తూ కూర్చోవడం కార్మిక ప్రాంత ప్రజలకు తెలియాదని కోల్ బెల్ట్ కార్మిక సంఘాలు, కార్మికులు, యువకులు తమ మనుగడ కోసం మరో ఉద్యమం చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు. బొగ్గు బ్లాకులను సింగరేణికి అప్పగించాలని నూతన భూగర్భ గనులను ప్రారంభించాలని. ఉపరితల గనులు, భూగర్భ గనుల్లో అనేక రూపాల్లో జరుగుతున్న ప్రైవేటీకరణను నిలిపి వేయాలని. పర్మినెంట్ కార్మికులతో పని చేపించాలని, బొగ్గు ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలని, 1989-1989 శత వార్షికోత్సవ సమయంలో యాజమాన్య ప్రకటించిన గనులను ఉద్యోగాలను కల్పించాలని తీర్మానం చేసి అందుకోసం పోరు చేసేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో యువజాన సంఘం సభ్యులు అనిల్ భగత్, అక్బర్, మంథని రాజశేఖర్, శ్రీనాథ్, నోముల కృష్ణ, జాఫర్, మర్రి దీపక్, కోడిపెల్లి రామకాంత్, స్వామి, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 8: వివిధ మండలాలల నుంచి వచ్చిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశమందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల ద్వారా స్వీకరించారు. ప్రధానంగా విద్య,వైద్య, బిసి,గిరిజన సంక్షేమం, విద్యుత్, పంచాయతీ, పింఛన్లు, ఆపద్బాందు, మున్సిపాలిటీ, ధరణి, మైన్స్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తదితర అంశాలకు సంబంధించి 114 ఫిర్యాదులు అందాయి. అట్టి ఫిర్యాదులను ఆయా శాఖాధికారులకు అందజేస్తూ ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి తో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ క్షుణ్ణంగా పరిశించి పరిష్కరింపదగినవి వెంటనే పరిశీలించాలని, లేని వాటికి తగు ప్రత్యామ్నాయ మార్గం ఫిర్యాదీదారునికి తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ చందర్, డిపిఓ శ్రీనివాసరావు, సిపిఓ రాజారాం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లలకు అనుభవ వైద్యుల సంఘం ఆర్థిక సహాయం



తెలంగాణ కెరటం, జూలై 08, మందమర్రి: మంచిర్యాల జిల్లాలోని మందమర్రి పట్టణం లోని స్థానిక సరస్వతి శిశు మందిర్ పాఠశాల సమీపం లో గల, తల్లిదండ్రులను కోల్పోయి అనాథ లైన నిరుపేద పిల్లలకు అనుభవ వైద్యుల సంఘం సమాఖ్య గ్రూప్ వారు. సోమవారం రోజున ఉదయం సుమారు 12-45 ప్రాంతంలోగల ఆ పిల్లల వద్దకు వెళ్లి పిల్లల సహాయార్థంగా మందమర్రి అనుభవైద్యుల సంఘం సమాఖ్య గ్రూపులోని సభ్యులు అందరూ తమకు తోచిన విధంగా సహాయం చేసినారు మందమర్రి అనుభవ వైద్యుల సంఘం గ్రూప్ ఆధ్వర్యంలో 10000 లు ఆర్థిక సాయం చేశారు.

ఈ కార్యక్రమంలో వైద్య సోదరులు రాష్ట్ర కార్యదర్శి కాదాసు శంకరయ్య, పట్టణ అధ్యక్షులు. కట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గాజుల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద తిరుమలరెడ్డి. ఉపాధ్యక్షులు గోన గోవర్ధన్,సిహెచ్ పోశం, ఏ .లక్ష్మణ్, సీనియర్ వైద్యులు జనార్ధన్, అడ్డూరు సాంబమూర్తి, మతిని ఖాన్, రామంచి తిరుపతి, తదితర వైద్య సోదరులందరూ పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కేజ్ వీల్స్ తో రోడ్లపైకి వస్తే చట్టపరమైన చర్యలు: జిల్లా ఎస్పీ సింధు శర్మ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 8: జిల్లా పోలీస్ కార్యాలయంలో కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐ.పి.ఎస్ మాట్లాడుతూ... ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో బీటీ రోడ్లు, సి సి రోడ్లపై నడిపడం వల్ల రోడ్లు డ్యామేజి అవుతాయాని అలా ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో బీటీ రోడ్లు, సి సి రోడ్లపై నడిపే వారిపై కఠిన చర్యలు ఉ ంటాయని అన్నారు. ప్రభుత్వం ఎంతో వ్యయంతో ప్రజలకు మెరుగైన సుఖవంతమైన ప్రయాణం కోసం రోడ్లను ఏర్పాటు చేసిందని కొందరు ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పని చేయడానికి కేజ్ వీల్స్‌ను రోడ్లపై ఉపయోగించడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని కాబట్టి ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పనుల నిమిత్తం వెళ్ళేటప్పుడు తమ ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో రోడ్డుపై నడపవద్దని అలా నడపడం వల్ల రోడ్డు డ్యామేజి అయి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది. ట్రాక్టర్ కేజ్ వీల్స్ తో రోడ్లపైకి వచ్చే ట్రాక్టర్ యజమానులపై మోటారు వాహన చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, కాబట్టి ఇట్టి విషయాన్ని ట్రాక్టర్ యజమానులు గమనించాలని అన్నారు. జిల్లా పోలీసు ఉన్నత అధికారి, కామారెడ్డి జిల్లా

# ఇంటింటా ఇన్నోవేటర్ వెళ్లి వచ్చింది

**- కార్యక్రమల పోస్టర్ కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 8: తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం యొక్క ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్ అయిన 'ఇంటింటా ఇన్నోవేటరీ 2024 6వ ఎడిషన్ ను అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ %ద% లోకల్ బాడి శ్రీనివాస్ రెడ్డి "లాంచ్ చేశారు. ప్రతి ఏడాది లానే ఈ ఏడాది కూడా ఇంటింటా ఇచ్చే నలరీ కార్యక్రమానికి ఆవిష్కర్తలు దరకాస్తు చేసుకునే సమయం వచ్చేసింది ముఖ్యంగా గ్రామీణ ఆవిష్కర్తలు సాధికారత కల్పించడం. లక్ష్యంగా పెట్టుకున్న ఈ కార్యక్రమం తెలంగాణ అంతటా ఆవిష్కరణల కోసం పెంపొందించే వాతావరణాన్ని సృష్టించేందుకు అంకితభావంలో కిలక పాత్ర పోషిస్తుందని అడిషనల్ కలెక్టర్ అన్నారు. ఈ మేరకు 'ఇంటింటా ఇన్నోవిటర్ 2024 పోస్టర్ ను అడిషనల్ కలెక్టర్ లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి.డబ్ల్యూ.ఓ భవయ్య , డి.పి.ఓ శ్రీనివాస్, డి. ఏ. ఓ. భాగ్యలక్ష్మి , డి.ఈ. ఓ.రాజు , డి ఎం %ద% హెచ్ ఓ. చంద్రశేఖర్, డి. ఎస్. ఈ. డి. ఓ. రజిత,ఈ. డి. ఎం.ప్రవీణ్ కుమార్, టీ. ఎస్. ఐ. సి.కామారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్ గగన్ కుమార్ పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ప్రస్తుతం 2024 ఎడిషన్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తులను స్వీకరిస్తోంది. అన్ని వర్గాలలో ఉన్ని ఆవిష్కర్తలు, ముఖ్యంగా గ్రామీణ తెలంగాణలో నివసిస్తున్న వారిని, వారి అద్భుతమైన ఆలోచనలు మరియు ప్రాజెక్టులను సమర్పించమని ప్రోత్సహిస్తున్నాము. ఈ సంవత్సర కార్యక్రమం ఇప్పటి వరకు అత్యంత విస్తృతమైనదిగా ఉండబోతోంది. విస్తృతమైన ప్రేక్షకులను చేరుకుంటుంది మరియు ముగ్గుతున్న నూతనోన్ముఖులకు బలమైన మద్దతు వ్యవస్థను అందిస్తుంది. ఈ ఏడాది వచ్చిన ఆవిష్కరణలు అన్నింటిలో, గొప్ప ఆవిష్కరణలు అన్నింటికీ ఆగష్టు 15న అవార్డు ప్రదానోత్సవం ఉంటుంది.ఇంటింటా ఇన్నోవేటర్ 2024 ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా విస్తృత ప్రేక్షకులను చేరుకునే దశగా మిగిలిపోతుందనీ హామీ ఇస్తుంది. గ్రామీణ ఆవిష్కర్తలను సాధికార పరచడంపై దృష్టి సారించి, ఈ కార్యక్రమం 33 జిల్లాలన్నింటినీ కవర్ చేయాలని, 3000లకు పైగా ఎక్కువ గ్రామ పంచాయతీలతో నిమగ్నమవ్వాలని మరియు కోటికి పైగా గ్రామీణ ప్రజలతో అనుసంధానించాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ఏడాది కార్యక్రమంలో సరికొత్తగా జిల్లాకు ఒకరి చొప్పున 33 మంది యువ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమిస్తోంది ఇన్నోవేషన్ మిత్రాలుగా, మూడు నెలల కాలానికి (జులై-సెప్టెంబర్ 2024) ఆన్-గ్రౌండ్ సమన్వయకర్తలుగా పనిచేసి ఈ మిత్రాలు, జిల్లా మిత్రాలు, జిల్లా అధికారులు, ఎన్జీటలు, పౌర సమాజ సంస్థలు మరియు గ్రామీణ ప్రజలతో సహా విభిన్న వాటాదారులతో నిమగ్న మదిడంలో కీలక పాత్ర పోషిస్తారు. తెలంగాణ మారుమూల గ్రామాల్లో కూడా ఆవిష్కరణ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ సరికొత్త ఆవిష్కరణలను తీసుకురావటమే వారి లక్ష్యం.ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం దరఖాస్తు ప్రక్రియ సులువుగా, అనుకూలంగా ఉండేలా రూపొందించబడింది ఆవిష్కర్తలు వారి దరఖాస్తులను నేరుగా వాట్సాప్ ద్వారా 9100678543 ఈ నెంబరుకు విలపించవచ్చు. దయచేసి దరఖాస్తులో ఈ క్రింది సమాచారం ఉండేలా చూసుకోండి: పేరు, వయసు, ఫోటో, వృత్తి, గ్రామం, మండలం, ఆవిష్కరణ పేరు, 100 పదాలలో ఆవిష్కరణ వివరణ. ఆవిష్కరణ యొక్క నాలుగు చిత్రాలు (పై రెజల్యూషన్), ఆవిష్కరణ యొక్క విచులను ప్రదర్శించ్ రెండు వీడియోలు. మీ వివరాలు విజపించేందుకు ఆఖరి తేది ఆగష్టు-3-2024.

## జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి.

**- సూపర్డెంట్ విద్య అధికారి నరేందర్ కి ఏఐఎస్ఎఫ్ వినతి.**




తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 8): నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మధు గౌడ్ బలముల ప్రేమ్ కుమార్ కార్యదర్శి ప్రేమ్ కుమార్లు జిల్లా విద్యాధికారి కార్యాలయంలో సూపర్డెంట్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో మౌనిక వసతులు లేనటువంటి పరిస్థితులు నాగర్ కర్నూల్ జిల్లా ఉన్నవని, ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్, తాగునీరు మరియు బాత్రూం సమస్యలు చాలా దారుణంగా ఉన్నాయని వీటి విషయంపై ఉన్నత అధికారులు తక్షణమే చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు, కొన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు లేకున్నా పాఠశాల నడపడం జరుగుతుందని తక్షణమే ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసే విధంగా ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని లేని క్రమంలో అఖిల భారత విద్యార్థి సమైక్య నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో పోరాటాలు చేస్తామని డిమాండ్ చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నరేష్, స్టీఫెన్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఆర్జీలను అధికారులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి.

**- ప్రజావాణి వివిధ సమస్యలపై ప్రజల నుండి 184 దరఖాస్తులు స్వీకరణ.**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 08: మెదక్ జిల్లా వ్యాప్తంగా ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో ఏమాత్రం తత్సారం చేయరాదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి సమస్యలు తీరుతాయని దూరప్రాంతాల నుంచి వస్తుంటారని వారి సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో అధికారులు వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరించి వాటిని అధికారులకు అందచేశారు. సోమవారం ప్రజావాణిలో భూ సమస్యలకు సంబంధించి ( 48) దరఖాస్తులు రాగా, పెన్షన్ కు సంబంధించి (20) దరఖాస్తులు వచ్చాయని,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు(47) దరఖాస్తులు, జీవనోపాధి సమస్యలపై (05) రాగాఇతర సమస్యలు (64) దరఖాస్తులు మొత్తం 184 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలోడి ఆర్ డి ఓ శ్రీనివాసరావు,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మెదక్? జిల్లా వ్యాప్తంగా ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో ఏమాత్రం తత్సారం చేయరాదని జిల్లా కలెక్టర్? రాహుల్? రాజ్? అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్?లోని సమావేశ మందిరంలో కలెక్టర్? రాహుల్? రాజ్?,అదనపు కలెక్టర్? వెంకటేశ్వర్లు జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్? రాహుల్? రాజ్? మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎన్నో వ్యయప్రసాయాలకోర్చి సమస్యలు తీరుతాయని దూరప్రాంతాల నుంచి వస్తుంటారని వారి సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో అధికారులు వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరించి వాటిని అధికారులకు అందచేశారు. ఈరోజు ప్రజావాణిలో భూ సమస్యలకు సంబంధించి ( 48) దరఖాస్తులు రాగా, పెన్షన్ కు సంబంధించి (20) దరఖాస్తులు వచ్చాయని,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు(47) దరఖాస్తులు, జీవనోపాధి సమస్యలపై (05) రాగాఇతర సమస్యలు (64) దరఖాస్తులు మొత్తం 184 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలోడి ఆర్ డి ఓ శ్రీనివాసరావు,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల రుణమాఫీ చేయాలని తహసిల్దార్ కు వినతి పత్రం



తెలంగాణ కెరటం వలిగొండ ప్రతినిధి జులై 8: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో సోమవారం కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రామచందర్ ఆధ్వర్యంలో రైతుల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని మండల తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ సి.ఎన్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బంధారపు లింగస్వామి. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అయినా ఇంతవరకు రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫి అమలు చేయలేదని ఆయన అన్నారు.

రైతు భరోసా రైతు బీమా రైతు రుణమాఫీతో అమలు చేయాలని అదేవిధంగా కౌలు రైతుకి ఇచ్చిన హామీని భేషరత్ గా అమలు చేయాలని ఆయన అన్నారు. రైతు కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సంవత్సరాని 12 వేల రూపాయలను ఇవ్వాలని తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమంత్రి పంట బీమా యోజన అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బందారపు రాములు, మంద నరసింహ, పబ్బు వెంకటేశం, కట్ట దానయ్య, పెరికే వెంకటేశం, గొలనుకొండ ప్రభాకర్, ఆవుల బిక్షం, సింగనబోయిన కృష్ణ, సోలిపురం జనార్దన్ రెడ్డి, బొడిగే ఆనంద్, బుంగమట్ల బుచ్చయ్య, అంతటి పాండు, బాలగోని మహేందర్, శివ పబ్బు, రమేష్, మైలారం బీరప్ప, సోలిపురం వేణు రెడ్డి, కొత్త అంజయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఏటిడిఓ.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 8): నాగర్ కర్నూలు జిల్లా బల్మూరు మండలం చెంచుగూడెం గ్రామంలో గల గిరిజన ఆశ్రమ పాఠశాలను సోమవారం ఏటీడీఓ యాదమ్మ సుందర్శించారు ఈ సందర్భంగా పాఠశాలలో తరగతి గదులు ,వంటగదిని పరిశీలించారు అనంతరం విద్యార్థుల ప్రతిభను వారికి అందుతున్న విద్యను గురించి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఏ టి డి ఓ మాట్లాడుతూ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, ఉపాధ్యాయులకు సూచించారు.

## గురుపూర్ణిమ సందర్భంగా అరుణాచలానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు ఖేడ్



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం జులై 8: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంత ప్రజలకు శుభవార్త ఈనెల 21/ 07/2024 గురుపూర్ణిమ సందర్భంగా అరుణాచలానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ మల్లేషయ్య. తెలిపారు తమిళనాడులోని అరుణాచలం దైవ క్షేత్రం ఉన్నందున 21 తారీకు నాడు గురు పూర్ణిమ సందర్భంగా అరుణాచలంలోని గిరి ప్రదక్షణ. చేసే భక్తుల గురించి ప్రత్యేకంగా సూపర్ లగ్జరీ.బస్సులు నడుపుతున్నట్లు ఖేడ్ డిఎం తెలిపారు. నారాయణఖేడ్ నుండి 19వ తారీకు సాయంత్రం నాలుగు గంటలకు బయలుదేరి 20వ తారీకు నాడు 1.కానిపాకం.2.వేలూరు గోల్డెన్ టెంపుల్.3.అదే రోజు సాయంత్రానికి అరుణాచలం చేరుకొని 21 తారీఖు నాడు పౌర్ణమి సందర్భంగా గిరిప్రదక్షిణ. దర్శనం చేసుకుని.4.సాయంత్రం జోగులాంబ శక్తిపీఠం దర్శించుకొని 22 తారీకు నారాయణఖేడ్ కు చేరుతుంది బస్సు చార్జీలు రాను పోను 4300 రూపాయలు మాత్రమే. భక్తులు ముందుగాల టికెట్ బుకింగ్ చేసుకోవాలి. దర్శనము భోజనాలు. ప్రయాణికులు ఎవరికి వారే భరించుకోవాలి. ఫోన్ నెంబర్ 9441071134 9959223170. 9704885694. 9676667703. మార్కెటింగ్ చెల్లించార్జ్ పాండు తెలిపారు

# విద్యుత్ వైర్ల అపహరణ.



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జులై 08: అర్ధరాత్రి వేళ పొలాల వద్ద ఎవరులేని సమయంలో దొంగలు విద్యుత్ మోటార్ పంపుల వైర్లను దొంగిలిస్తున్న ఘటనలు ఒకదాని తర్వాత ఒకటి జరుగుతున్నాయి.అర్ధరాత్రి పొలాల వద్ద ఎవరు లేకపోవడం గమనించిన దొంగలు ఈ దొంగతనాలు చేస్తున్నట్లు బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన కూతురు నారాయణరెడ్డి బావి మోటార్ వైరు 40 మీటర్లు,పిల్లి కనుకయ్య అనే రైతుది 42 మీటర్లు,వరుకోలు ఐలయ్యది 200 మీటర్లు,పిల్లి శ్రీకాంత్ ది 40 మీటర్లు,బోడ బాలయ్యది 50 మీటర్లు,గడిపె రాయమల్లుది 60 మీటర్లు రైతులకు చెందిన మోటారు వైరు ఆదివారం రాత్రి వ్యవసాయ పొలాల వద్దనుండి గుర్తు తెలియని దుండగులు అపహరించుకుపోయారని, దొంగిలించబడిన వైరు విలువ దాదాపు 70 వెల రూపాయలు ఉంటుందని రైతులు ఆవేదన చెందుతూ తెలిపారు.ఇలాంటి ఘటనే గత నాలుగైదు రోజుల క్రితం అదే పరిసర ప్రాంత పొలాల్లో విద్యుత్ వైరు,మోటార్లను దొంగలు అపహరించుకుపోయారు,మళ్ళీ ఆదివారం రాత్రి అదే తరహాలో మరో దొంగతనం జరగటంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.రైతుల పొలాలు పొట్లపల్లి శివారులో ఉండడంతో సోమవారం హుస్నాబాద్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఇలాంటి చోరీలు మళ్ళీ జరగకుండా పోలీసులు దొంగలను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

## కరెంట్ షాక్ తో యువకుడు మృతి



తెలంగాణ కెరటం: సిర్గాపూర్ నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 8: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కరెంట్ షాక్ తగిలి యువకుడు మృతి చెందిన ఘటన సిర్గాపూర్ మండల్ లో గల అంతర్గంలో చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాలు అంతర్గాంకు చెందిన సుభాష్(30) ఆదివారం చేపలు పట్టేందుకు స్థానిక వాగుకు వెళ్ళాడు.ఎప్పటిలాగానే కరెంట్ షాక్ ద్వారా చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు షాక్ తగిలి సుభాష్ మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి తండ్రి రాములు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై మైపాల్ రెడ్డి తెలిపారు

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి చైర్మన్ కు వినతి

**- కార్మికులకు ప్రభుత్వం పెంచిన 1000 రూపాయలు అమలు చేయాలి.**

**- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు.**



తెలంగాణ కెరటం మెదక్ జిల్లా ప్రతినిధి :-మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ఫిబ్రవరిలో పెంచిన 1000 రూపాయలు వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు అన్నారు. సోమవారం నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన వేతనం తో పాటు స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్మికులకు కనీస సౌకర్యాలు మస్కులు, గౌజులు, షూస్, రెన్ కొట్, యూనిఫాం ఇవ్వాలని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పుష్ప, నర్సాపూర్ మున్సిపల్ అధ్యక్షులు అశోక్, జ్యోతి, అనితా, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సహజమైన చిరుతిళ్ల వైపు మొగ్గు

దేశవ్యాప్తంగా దాదాపు 6 వేల మందితో 'ది హెల్దీ స్నాకింగ్ రిపోర్ట్-2024' సంస్థ సర్వే చేసింది. ఈ సర్వేలో పాల్గొన్న ప్రతి 10 మందిలో 9 మంది ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాల కోసం అన్వేషిస్తున్నారు.

60 శాతం మంది సహజమైన చిరుతిళ్ల వైపు మొగ్గుతున్నారు.

ఇంకా 59 శాతం మంది మిలినియల్స్, 49 శాతం మంది జెన్-జెడ్, 47 శాతం మంది జెన్-ఎక్స్ తరం వారు ఉన్నారు. సాయంత్రం టీ లేదా కాఫీ తాగే సమయంలో స్నాక్స్ తినడం తమకు ఇష్టమని 70 శాతం మంది చెప్పారు.

## తెరాస తో అఎంసీ వైస్ చైర్మన్ నర్సి రెడ్డి మర్యాద పూర్వక భేటీ!



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రతినిధి 8: రాబల్ సంస్థ అధినేత గౌరవ శ్రీ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి తో నూతనంగా నియామకమైన అఎంసీ వైస్ చైర్మన్ ఎం నర్సి రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింద శుభాకాంక్షలు తెలిపిన తెరాస , రైతులకు అందుబాటులో ఉండి మండలం, నియోజకవర్గం రైతులకు సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు...

## గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 8: కాంగ్రెస్ పార్టీ బాన్స్ వాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి,గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,కాంగ్రెస్ పార్టీ బాన్స్ వాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి అన్నారు. బాన్సువాడ లోని ఆయన నివాసంలో జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా నాయకులు కలిసి గౌడ కులస్తుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు .బాన్స్ వాడ నియోజకవర్గంలో గౌడ కులస్తులపై ఎక్సైజ్ అధికారుల దాడులు జరుగుతున్నాయని దీంతో గౌడ కులస్తులు భయబ్రాంతులకు లోనవుతున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. గౌడ కులస్తులకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి హామీ ఇవ్వడంతో గౌడ కులస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రంగోళ్ల మురళి గౌడ్ ప్రధాన కార్యదర్శి ఆకన్నగారి శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు బాలకిషన్ గౌడ్ శ్రీధర్ గౌడ్ ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భజరంగ్ దళ్ జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,08 : జగిత్యాల జిల్లా స్థాయి కార్యకర్తలతో మెట్ పెల్లి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయంలో సోమవారం ఒక రోజు అబ్యాస్ వర్గ, జిల్లా, ప్రఖండ, నగర స్థాయి కార్యవర్గ నియామక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కో కన్వీనర్ వెంకట్ మాట్లడుతూ భజరంగ్ దళ్ సాధించిన గొప్ప విజయల గురించి, రాబోయే కాలంలో భజరంగ్ దళ్ చేయబోయే కార్యాచరణ గురించి భజరంగ్ దళ్ నూతన కార్యకర్తలకు వివరించారు. జగిత్యాల జిల్లా కో కన్వీనర్ గా కల్లెడ రోహిత్, మనోహర్ చారిలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ రాష్ట్ర కో కన్వీనర్ వెంకట్, విభాగ్ సహ సంయోజక్ అల్లే మధు, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి గజం రాజు, విశ్వహిందూ పరిషత్ విభాగ్ సామజిక సమ్రత సహ ప్రముఖ్ దుర్గ ప్రసాద్, జగిత్యాల జిల్లా భజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,08 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు కోరుట్ల పట్టణంలోని జువాడి భవన్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ పేదల పెన్నిధి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తరాలు మారిన ఆయన పాలన ప్రజలు మర్చిపోలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ ఎంబెరీ నాగభూషణం, ఎంబేరి సత్యనారాయణ, మచ్చ కవిత, మాజీ కౌన్సిలర్ సోగ్రాభి, పట్టణ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్, దండవేని వెంకట్, ఎడ్ల రమేష్, మల్లారెడ్డి, చిట్టిమిల్లి రంజిత్ గుప్తా, తుపాకుల బాజన్న, పాతర్ల సత్యం, రిజ్వాన్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సైదు గంగాధర్, పోగుల భూమన్న తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీరాముల శ్రీనివాస్ ఎస్ ఐ ఆత్మహత్య పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని నా:ఖేడ్ లో నిరసన, నివాళులు



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 8 నా:ఖేడ్:లో చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీసు శాఖలో కుల వివక్ష వేధింపులు ఉండటం వల్లే దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకుని మరణించాడని ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్పందించాలని, సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, సామాజిక ఉద్యమకారుల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.మరియు అనంతరం అంబేద్కర్ భవనంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత సామాజిక ఉద్యమకారులు కొటారి నరసింహులు మాట్లాడుతూ.నా:ఖేడ్ సామాజిక ఉద్యమకారులు ఎస్ గణపతి, సతీష్, పోచయ్య, మహేందర్, రాజు, శంకర్, దేవి సింగ్, సంగమేశ్వర్, పరుశురాం,రమేష్, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

## వేల్పూర్ లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 8 : నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత ఏ.పీ, మాజీ ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత నేత, ఏ.పీ. మాజీ ముఖ్యమంత్రివైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి జ్యోతిని వెలిగించి, పూలమాల లువేసి మండల కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాజేందర్, నరేందర్, రమణ,పడకంటి గంగయ్య, ఆర్మూర్ మోహన్, మండల, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## పిట్లం లా మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఘనంగా జరిగిన జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జులై 8: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో సోమవారం నాడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జూకల్ నియోజకవర్గ ప్రచార అధ్యక్షుడు బోడ్ల రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువలేని వి అని ఆయన అన్నారు. ఆయన ఆయామ్ లో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, ఆయన రాష్ట్ర ప్రజలలో చిరస్థాయిగా నిలిచిపోయారని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే హనుమన్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశు వైద్య కళాశాల నిర్మాణం చద్రకల్ లోనే:కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బోడి వెంకట్ రెడ్డి..

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జులై08): పశు వైద్య కళాశాల నిర్మాణం చంద్రకల్ లోనే. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బోడి వెంకట్ రెడ్డి.. నియోజకవర్గ అభివృద్ధి లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కొడంగల్ కు మంజూరు కాబడిన పశు వైద్య కళాశాల మండల పరిధిలోని చంద్రకల్ గ్రామంలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బోడి వెంకట్ రెడ్డి అన్నారు. మండలం లోని చంద్రకల్ గ్రామంలో నిర్మించ తలపెట్టిన కళాశాల వేరే ప్రాంతంలో నిర్మించడానికి ప్రతిపాదనలు పంపినట్లు పలువురు అపోహ పడుతున్నారని అలాంటి తప్పుడు వార్తలు ప్రజలు నమ్మవద్దని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సూచించిన మేరకు చంద్రకల్ గ్రామంలోనే పశువైద్య కళాశాల నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. అందుకు తగిన విధంగా అక్కడ ప్రభుత్వ భూమి సైతం అందుబాటులో ఉన్నందున అక్కడ నే కళాశాల నిర్మాణం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

## కార్పొరేషన్ పదవులు చేపట్టడంతో బాల్కొండలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 8 : రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, ఈరవత్రి అనిల్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి రాష్ట్ర కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా రాష్ట్ర కిషన్ కేత్ సెల్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గా, కాసుల బాలరాజ్ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్స్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించడంతో నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సంబరాల కార్యక్రమాలను నిర్వహించారు. కార్పొరేషన్ పదవులకు బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో బాల్కొండ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గున్నాల వెంకటేష్ గౌడ్ , మండల కార్యవర్గ సభ్యులు, నాయకులు, బాల్కొండ మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రమైన బాల్కొండ లోని జాతీయ రహదారిపై టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి తినిపించుకుంటూ కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.

## మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

- పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి..
- ఆ పదవి రావడం ఆయనకు హర్షించదగ్గ విషయం...
- మెగా రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన శ్రీనివాస్ గౌడ్.




తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి.....08జులై: టీపిసిసి మాజీ సభ్యులు బండారు శ్రీనివాస్ గౌడ్ కి వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి వచ్చిన సందర్భంగా మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువత అధికార ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ బ్రహ్మచారి, జిల్లా యువత ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ పాండు సాగర్, శ్రీరంగాపురం కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు కాంగ్రెస్ చిన్నగౌడ్, యువత నాయకులు పాత కోట రాజు తదితరులు ఘనంగా శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో గతంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గా తరువాత మార్కెట్ కమిటీ చైర్మన్గా సేవలందించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ కి ఈ పదవి దక్కడం సంతోషకరం రాబోవు కాలంలో కాంగ్రెస్ పార్టీలో, ప్రభుత్వంలో మరిన్ని పదవులు అలంకరించి ప్రజలకు సేవ చేయాలని కోరారు.వనపర్తి లో ఎవరికీ ఏ పదవి వచ్చినా ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సేవ చేయాలని సీనియర్లకు, మంచివారికి మరిన్ని పదవులు కావాలని అందరిని వారి శక్తిసామర్థ్యాల ఆధారంగానే పదవులు ఇవ్వాలని, వనపర్తి పట్టణాన్ని , జిల్లాను రాష్ట్రంలోనే మంచి పేరు తెచ్చే విధంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మిత్రులందరూ శీనువాస్ గౌడ్ కి స్వీట్లు తినిపించి అందరికీ పంచారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కొరకు సబ్సిడీతో కూడిన రుణాలు ఇవ్వాలి




తెలంగాణ కెరటం వలిగొండ ప్రతినిధి జూలై 8: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పొందేందుకు సబ్సిడీతో కూడిన రుణాలు ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రం, గోకారం, జాలుకాలువ గ్రామాలలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యూత్ సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానల్లో భాగంగా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంకానీ, నేటి కాంగ్రెస్ ప్రభుత్వంగాని యువకులకు అనేక హామీలు ఇచ్చినప్పటికి ఏ ఒక్కటి అమలు చేయకుండా నిరుద్యోగులను మోసం చేస్తూ ఎన్నికల్లో పావులుగా వాడుకుంటున్నారని అన్నారు. నిరుద్యోగ యువకులకు ఉ ద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించడం సరైంది కాదని, కనీసం వారు స్వయం ఉపాధి కొరకు చిన్న చిన్న వ్యాపారం చేసుకోవడం కోసమైనా ప్రభుత్వం ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అలా చేయకపోవడం వలన యువకులు పెడదోవ పడుతూన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అనేక ప్రాంతాల్లో కెమికల్, ఇతర పరిశ్రమలు ఉన్నపటికీ స్థానిక యువకులకు ఉద్యోగాలు కల్పించకుండా ఇతర రాష్ట్రాల వారిని పెట్టుకుంటున్నారని అందువల్ల కాలుష్యం ఈ ప్రాంత ప్రజలు అనుభవించాల్సి వస్తుందని స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని, డిగ్రీ, పీజీలు చదివిన అనేక మంది యువకులు మెకానిక్, వ్యవసాయ పనులు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ధ్యానబోయిన యాదగిరి, దేశపాక బాబు, రవి, జరుగుమల్ల శ్రీకాంత్, ఆకుల రాజు, రాపోలు నవీన్, ఆనగంటి గణేష్, చెర్క బాలరాజు, శనిగారపు పరమేష్, ఐతరాజు వెంకటేష్, కొరగోని రాజు, నల్లగంటి మల్లేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రధానమంత్రి పంటల బీమా యోజన ను వెంటనే అమలు చేయాలి

### -కిసాన్ మోర్చ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సత్తు తిరుమల్ రెడ్డి



దుబ్బాక:జూలై 08,(తెలంగాణ కెరటం): భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సత్తు తిరుమల్ రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక పట్టణ మండల కేంద్రంలో సోమవారం రోజున దుబ్బాక ఎమ్మార్వో కి దుబ్బాక పట్టణ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు దుబ్బాక ఎమ్మార్వో కు మెమోరండం అందజేయడం జరిగింది , ఈ సందర్భంగా కిసాన్ మోర్చ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సత్తు తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి ఆరు మాసాలు గడుస్తున్న రెండు లక్షల రుణమాఫీ చేయలేదు కాలయాపన పేరుతో రైతులను మోసం చేస్తూ రైతు యొక్క ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణలో అమలు చేయడం లేదు తక్షణమే రెండు లక్షల రుణమాఫీ చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోకి కట్టుబడి రైతు భరోసా పేరుతో సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు రైతు భరోసా క్రింద ఖరీఫ్ రబీ కలుపుకొని 15వేల రూపాయల ఆర్థిక తోడ్పాటును అందించాలి కౌలు రైతులకు సైతం ఎన్నికల సమయంలో ఈ ప్రభుత్వం చెప్పిన విధంగా సంవత్సరానికి 15000 రూపాయలు ఆర్థిక సహకారం అందించాలి వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని సంవత్సరానికి 12000 సంవత్సరం కి వెంటనే అమలు చేయాలన్నారు. తెలంగాణలో ప్రధానమంత్రి పంటల బీమా యోజన ను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరగాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

ఈ నెలాఖరున జరిగే అసెంబ్లీ సమావేశాలకు ఒకటీ రెండు రోజుల ముందే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో రావాలని అధికారులతో పాటు పారిశ్రామిక రంగ ప్రముఖులకు సీఎం సూచించారు. వాటిని పరిశీలించి ఇరవై నాలుగు గంటల్లో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక ప్రముఖులతో ముఖ్యమంత్రి గురువారం మధ్యాహ్నం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో స్కిల్ డెవెలప్మెంట్ పై సమావేశమయ్యారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై అధికారులతో పాటు ప్రముఖుల అభిప్రాయాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలోనే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అటు ఐటీ కంపెనీలతో పాటు ఇటు పరిశ్రమలన్నింటీకీ అందుబాటులో ఉన్నందున ఈ సిటీ ప్రాంగణంలో వర్సిటీ ఏర్పాటుకు ఉన్న

## అమరుడు జర్నలిస్ట్ భాగ్యరావు కుటుంబానికి టీవైజేఎఫ్ అండ..

తెలంగాణ కెరటం మెదక్ జిల్లా ప్రతినిధి:- ఇటీవల సంగారెడ్డి జిల్లా డాకూర్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ భాగ్యరావు గుండెపోటుతో మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. కాగా సోమవారం ఆయన దశదినకర్మ కార్యక్రమానికి టీవైజేఎఫ్ నాయకులు హాజరై భాగ్యరావు చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. అనంతరం అమరుడు భాగ్యరావు కుటుంబ సభ్యులకు టీవైజేఎఫ్ తరపున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మహబూబరాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ చాపల సత్యం మాట్లాడుతూ టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఆదేశాల మేరకు భాగ్యరావు కుటుంబ సభ్యులకు ఈ ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని చెప్పారు. అలాగే అమరుల కుటుంబానికి ఏ ఆపద వచ్చిన తమ యూనియన్ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. నారాయణఖేడ్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఎన్ టీఎం 963 న్యూస్ ఛానల్ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరోగా ఎన్నో వార్తలను అందించిన జర్నలిస్ట్ భాగ్యరావు మాకు దూరం కావడం బాధాకరమైన విషయమన్నారు. టీవైజేఎఫ్ రాష్ట్ర సెక్రటరీ షేక్ మహబూబ్ మాట్లాడుతూ భాగ్య రావు యూనియన్ లో చురుకైన పాత్ర పోషించారని, ప్రస్తుతం ఆయన మా మధ్యన లేకపోవడం మా యూనియన్ కి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సురేష్, అర్జున్, రాజు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# దర్యాప్తు జరపాల్సిందే..



**న్యూఢిల్లీ:** నీట్ యూజీ 2024 పరీక్షల్లో అక్రమాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పేపరు లీకైన విషయం నిజమని, దీనిపై ప్యానల్ తప్పనిసరిగా విచారణ జరపాలని స్పష్టం చేసింది. 23 లక్షల మంది జీవితాలతో ముడిపడిన అంశం అయినందున 'నీట్ రీటెస్ట్'ను తాము చివరి అవకాశంగా పరిగణిస్తామని తెలిపింది. లీకైన పేపరు ఎంతమందికి చేరిందో తేల్చాల్సి ఉందని భారత ప్రధాన న్యాయమూర్తి ఝస్టిస్ డీవీ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. నీట్ యూజీ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలన్న పిటిషన్లపై సీజేఐ బెంచ్ సోమవారంనాడు విచారణ జరిపింది.

### వరుస ప్రశ్నలు సంధించిన ధర్మాసనం

ఈ సందర్భంగా కేంద్రం, ఎన్‌టీఏపై సుప్రీంకోర్టు పలు ప్రశ్నలు సంధించింది. నీట్ పేపర్ సెట్ చేసిన తర్వాత ప్రింటింగ్ ప్రెస్‌కు ఎలా పంపించారు? ప్రిటింగ్ ప్రెస్ నుంచి పరీక్షా కేంద్రానికి ఎలా పంపారు? ఏ తేదీలతో ఈ ప్రక్రియ జరిగింది? లీకైన పేపరు ఎంతమందికి చేరింది? ఎలా చేరింది? లీకేజీతో లబ్ధి పొందిన విద్యార్థులపై ఏం చర్యలు తీసుకున్నారు? ఎంతమంది విద్యార్థుల ఫలితాలను విత్‌హెూల్డ్‌లో ఉంచారు? వీటన్నింటిపై సమగ్ర దర్యాప్తు జరాగలని ధర్మాసనం పేర్కొంది. అక్రమార్కులను గుర్తించకపోతే తిరిగి పరీక్ష నిర్వహించడం మినహా మరో మార్గం లేదని తెలిపింది.

### మరోసారి అఫిడవిట్ దాఖలు చేయండి..

విచారణ సందర్భంగా ఒకే సెంటర్‌లో పేపర్ లీక్ అయిందని ప్రభుత్వం, పరీక్షకు మూడు గంలకు ముందు పేపర్ లీక్ అయిందని ఎన్‌టీఏ కోర్టుకు విన్నవించాయి. లోపాలను పగిగట్టేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందని ఈ సందర్భంగా సీజేఐ ప్రశ్నించారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై మరోసారి అఫిడవిట్ దాఖాలు చేయాలని కేంద్రం, సీబీఐ, ఎన్‌టీఏను ధర్మాసనం ఆదేశించింది. జూలై 10వ తేదీలోగా అఫిడవిట్ దాఖలను చేయాలని స్పష్టం చేసింది. నీట్ లీకేజీ కేసుకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్‌ను అందించాలని సీబీఐని ఆదేశించింది. 67 మందికి 720 మార్కులు ఎలా వచ్చాయో విచారమ చేయాలని, ఎక్కడ పేపర్ లీకేజీ జరిగింది, పరీక్షా సమయం కంటే ఎన్ని గంటల ముందు పేపర్ లీక్ అయింది, పేపర్ ఎలా లీక్ అయ్యిందో సమగ్ర నివేదిక ఇవ్వాలని ఎన్‌టీఏను ఆదేశించింది. అనంతరం నీట్ కేసు విచారణను గురువారానికి వాయిదా వేసింది.

లీకైన నీట్ పేపర్ ఎంతమందికి చేరిందో.. ఎలా చేరిందో గుర్తిం చారా..? అని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ప్రశ్నించింది. 'లీకేజీతో లబ్ధిపొందిన విద్యార్థులపై ఏం చర్యలు తీసుకున్నారు..? ఎంతమంది విద్యార్థుల ఫలితాలను హెూల్డ్‌లో ఉంచారు..? వీటన్నింటిపై మాకు సమాధానాలు కావాలి.' అని సుప్రీంకోర్టు కేంద్రాన్ని కోరింది. నీట్ ప్రశ్నపత్రం తొలిసారి ఎప్పుడు లీకైందనే విషయాన్ని వెల్లడించాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని, నీట్‌పై దర్యాప్తు ఎక్కడిదాకా వచ్చిందో వెల్లడించాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు జూలై 10వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు అఫిడవిట్‌లు దాఖలు చేయాలని సర్వోన్నత న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వం, ఎన్టీఏ, సీబీఐలకు ఆదేశాలు జారీచేసింది. కేసు తదుపరి విచారణను ఈ నెల 11కు వాయిదా వేసింది.

# 'నేను సైనికుడిని'

కాంగ్రెస్ ఎంపీ, విపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం మణిపూర్‌కి వెళ్లడానికి ముందు అస్సాంలోని కాచార్ జిల్లాలో వరద బాధితుల్ని కలుసుకున్నారు. ఫులెర్తాల్ వద్ద వరద సహాయక శిబిరాన్ని సందర్శించి.. బాధితులకు తన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా.. పార్లమెంటులో మీ ప్రతినిధినంటూ తన నిబద్ధతను నొక్కి చెప్పారు. వరదలతో దెబ్బతిన్న రాష్ట్రానికి సమగ్ర సహాయాన్ని త్వరగా అందించాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

"నేను అస్సాం ప్రజలకు అండగా ఉన్నాను. పార్లమెంటులో నేను వారి సైనికుడిని. వరదలతో దెబ్బతిన్న ఆ రాష్ట్రానికి అన్ని విధాలుగా సహాయం, మద్దతు అందించాలని నేను కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను" అంటూ రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అస్సాంలో వరదల తీవ్ర ప్రభావాన్ని ఎత్తిచూపుతూ.. సహాయం, పునరావాసం, పరిహారంతో కూడిన తక్షణ అవసరాన్ని గాంధీ నొక్కి చెప్పారు. దీర్ఘకాలిక



వరద నియంత్రణ చర్యలను పరిష్కరించేందుకు గాను.. పాన్-ఈశాన్య నీటి నిర్వహణ అథారిటీని ఏర్పాటు చేయాలని కోరారు.

ఇదే సమయంలో.. అస్సాం కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీకి క్షేత్ర పరిస్థితిని వివరించారు. ఈ వరదల కారణంగా 24 లక్షల మంది ప్రజలు ప్రభావితం అయ్యారని, 53,000 మందికి పైగా నిరాశ్రయులయ్యారని, 60 మందికి పైగా మరణించారని వెల్లడించారు. దీనిపై ఆయన స్పందిస్తూ.. "వరదలు లేని అస్సాంను తయారు చేస్తామని వాగ్దానం ఇచ్చిన బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వ నిర్వహణలోపాన్ని ఈ సంఖ్యలు ప్రతిబింబిస్తాయి" అని విరుచుకుపడ్డారు. అనంతరం.. రాష్ట్రవ్యాప్తంగా మృతుల కుటుంబాలకు సంతాపాన్ని తెలిపారు.

కాంగ్రెస్ – బీజేపీ

మరోవైపు.. రాహుల్ గాంధీ అస్సాం, మణిపూర్ పర్యటనలపై కాంగ్రెస్, బీజేపీ పార్టీల మధ్య నెట్టింట్లో మాటల యుద్ధం జరిగింది. మణిపూర్‌లో హింస చెలరేగినప్పటి నుంచి నాన్-బయోలాజికల్ ప్రధాని ఒక్కసారి కూడా అక్కడికి వెళ్లలేదని, కానీ రష్యాకు వెళ్లారని జైరాం రమేశ్ సెటైర్లు వేశారు. ఇందుకు బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాల్వియా బదులిస్తూ.. రాహుల్ 'సిక్ ట్రాజెడీ టూరిజం'లో మునిగారని.. మణిపూర్‌లో జరిగిన హింసాకాండ కాంగ్రెస్ వారసత్వమని ఆరోపణలు గుప్పించారు.

## కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్‌కు 'పరీక్ష'

**సిమ్లా, జులై 08:** మోదీ ముచ్చటగా మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే గతంలో ఆయన



రెండు కెబినెట్లలలో పని చేసిన వారికి ఈ సారి మంత్రి పదవులు దక్కలేదు. అందులో పలువురు కీలక నేతలున్నారు. ఆ జాబితాలో బీజేపీ యువ నాయకుడు, హిమాచల్‌ప్రదేశ్ నేత అనురాగ్ ఠాకూర్ కూడా ఉన్నారు. హమీర్‌పూర్ ఎంపీగా ఆయన గెలుపొందిన.. మంత్రి పదవి కేటాయించక పోవడంపై తీవ్ర చర్చకు దారి తీసింది. అయితే రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసేందుకే కేబినెట్‌లోకి తీసుకో లేదనే ఓ చర్చ అయితే ప్రస్తుతం ఆయన అనుచరుల్లో కొనసాగుతుంది. ఇక హిమాచల్‌ప్రదేశ్ లోని మూడు అసెంబ్లీ స్థానాలకు జులై 10వ తేదీన ఉప ఎన్నిక జరగనుంది. ఈ మూడు స్థానాల్లోని రెం డు.. హమీర్‌పూర్, డెహ్రా ఆయన ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ పరిధిలోనే ఉన్నాయి. ఇక నలాగడ్ మాత్రం సిమ్లా లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఉంది. ఉప ఎన్నిక నేపథ్యంలో ఆ యా నియోజకవర్గాల్లో అనురాగ్ సుడిగాలి ప్రచారాన్ని నిర్వహించారు. అయితే ఉప ఎన్నికల ప్రచార పర్వం.. ఈ రోజు సాయంత్రం 5.00 గంటలకు పూర్తయింది. ఈ ఉప ఎన్నిక జులై 10న జరగనుంది. జులై 13న ఉప ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. మరోవైపు ఉప ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం అన్ని చర్యలు చేట్టింది. హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీకి మొత్తం 68 స్థానాలున్నాయి. ఈ అసెంబ్లీకి 2022, డిసెంబర్‌లో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్ ఓటరు.. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో కాంగ్రెస్ పార్టీ 40 స్థానాలు, బీజేపీ 25 స్థానాలు, ఇతరులు ఒక స్థానాన్ని గెలుచుకున్నారు. అయితే మళ్లీ అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేసి.. అధికారంలోకి తీసుకు వచ్చేందుకే అనురాగ్ ఠాకూర్‌కు కాషాయం దళ అగ్రనేతలు మంత్రి పదవి కేటాయించ లేదని స్పష్టమవుతుంది.

## నేను ఇప్పటికీ బీజేపీతో ఉన్నా..
## కర్ణాటక బహిష్కృత నేత కేఎస్ ఈశ్వరప్ప వెల్లడి

**బెంగళూరు:** తాను ఇప్పటికీ బీజేపీతోనే ఉన్నానని కర్ణాటకకు చెందిన బహిష్కృత నేత కేఎస్ ఈశ్వరప్ప తెలిపారు. సోమవారం శివమొగ్గలో మీడియాతో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం బీఎస్ యడ్యూరప్ప, ఆయన కుమారుడిపై మండిపడ్డారు. 'రాష్ట్ర బీజేపీ పగ్గాలు తండ్రీకొడుకుల వద్ద ఉండటం తప్పు. హిందూ కార్యకర్తలు, హిందుత్వవాదులకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో లోక్‌సభ ఎన్నికల్లో నేను పోటీ చేశా' అని అన్నారు. రాయన్న బ్రిగేడ్‌ను నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు చెప్పారు. అయితే దీనిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. కాగా, పార్లమెంట్‌లో హిందుత్వపై రాహుల్ గాంధీ చేసిన ప్రసంగాన్ని కేఎస్ ఈశ్వరప్ప విమర్శించారు. హిందూ సమాజాన్ని విమర్శించే సాహసం ఇంతకు ముందు ఎవరూ చేయలేదని తెలిపారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇప్పుడు హిందూ మతాన్ని టార్గెట్ చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ గౌరవప్రదంగా వ్యవహరించాలని, లేకపోతే మొత్తం హిందూ సమాజం ఆయనకు వ్యతిరేకంగా మారుతుందని



హెచ్చరించారు. మరోవైపు లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్ యడ్యూరప్ప కుమారుడు బీవై రాఘవేంద్రపై స్వతంత్ర అభ్యర్థిగా కేఎస్ ఈశ్వరప్ప పోటీ చేశారు. ఆయన 30,050 ఓట్లు సాధించగా, 2.43 లక్షల ఓట్ల తేడాతో రాఘవేంద్ర విజయం సాధించారు. అయితే ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన ఈశ్వరప్పను పార్టీ నుంచి బీజేపీ బహిష్కరించింది.

## డెంగ్యూ, మలేరియా ప్రబలుతుంటే
## స్విమ్మింగ్ పూల్‌లో సేదతీరిన ఆరోగ్య శాఖ మంత్రి

రాష్ట్రంలో డెంగ్యూ, మలేరియా ప్రబలుతుంటే కర్నాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండూరావు స్విమ్మింగ్ పూల్‌లో సేదతీరిన వీడియోపై బీజేపీ విమర్శలు గుప్పించింది. నగరాలు నీటి కుంటలు, అపరిశుభ్రతతో నిండిపోయి, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు విజృంభిస్తుంటే పేదలకు అనుకూలమైన



కాంగ్రెస్ ప్రభుత్వం స్వచ్ఛమైన స్విమ్మింగ్ పూల్‌లో తేలియాడుతోందని బీజేపీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చింది. మంత్రి స్విమ్మింగ్ చేస్తున్న వీడియోను షేర్ చేసిన బీజేపీ ఈ వీడియోకు నీటిలో విహరిస్తున్న ఆరోగ్య శాఖకు చెందిన నీరో రావు అని క్యాప్షన్ ఇచ్చింది. బీజేపీ పోస్ట్‌పై మంత్రి దీటుగా బదులిచ్చారు. స్విమ్మింగ్, ఎక్సర్‌సైజ్ తన దినచర్యలో భాగమని, బీజేపీ నేతలు కూడా వ్యాయామం చేయాలని సూచించారు. ఇది ఆరోగ్యానికి మంచిదే కాకుండా బుర్రకు కూడా పదును పెడుతుందని చెప్పారు. మీరూ స్విమ్మింగ్ చేస్తే ఇలాంటి అసత్యాలు, దారిమళ్లించే ఎత్తుగడలకు పాల్పడరని చురకలు అంటించారు. రాష్ట్రంలో డెంగ్యూ ప్రబలడం ఆందోళన రేకెత్తిస్తోందని, తాను మంగళూర్‌కు చేరుకోగానే డెంగ్యూ పరిస్థితిపైనే ముందుగా అధికారులతో సమీక్షించానని మంత్రి పేర్కొన్నారు. కాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న మంత్రి వీడియో మంగళూర్ ఇంటర్నేషనల్ స్విమ్మింగ్ పూల్‌లో రికార్డు చేశారు.

## మణిపూర్‌కి వచ్చే సమయం లేదు
## కానీ రష్యాకు వెళ్తారా..



**ఢిల్లీ:** మణిపూర్‌లో గతేడాది జరిగిన హింసలో బాధితులను పరామర్శించడానికి ప్రధాని మోదీకి సమయం ఉండట్లేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు. ఒక్కసారీ మణిపూర్‌కి రాని మోదీ.. విదేశీ పర్యటనకు వెళ్తున్నారని ఎద్దేవా చేశారు. సోమవారం జై రాం రమేశ్ మాట్లాడుతూ.. లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ ఇప్పటికే రెండుసార్లు మణిపూర్‌లో పర్యటించి.. మూడోసారి వెళ్తుండగా.. మోదీ రష్యా పర్యటనకు వెళ్లడమేంటని ఆయన ప్రశ్నించారు. 'నాన్ బయోలాజికల్(చలనం లేని) ప్రధాని, ఉక్రెయిన్ – రష్యా యుద్ధాన్ని ఆపానని ప్రగల్భాలు పలుకుతూ రష్యా పర్యటనకు వెళ్తున్నారు. మణిపూర్‌లో హింస చెలరేగినా.. ఒక్కసారైనా అక్కడి బాధితులను పరామర్శించలేదు. 14 నెలల్లో రాహుల్ గాంధీ మూడోసారి మణిపూర్ బాధితులను భరోసా ఇస్తున్నారు' అని జైరాం పేర్కొన్నారు.

గతేడాది కుకీ, మైతేయి తెగలకు జరిగిన హింసలో 200లకుపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. మహిళలను వివస్త్రలను చేసి రోడ్లపై ఊరేగించిన వీడియోలన్నీ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలు గస్తీ కాశాయి. అయితే ఈ హింస చెలరేగినప్పటి నుంచి మోదీ ఒక్కసారి కూడా మణిపూర్ పర్యటనకు వెళ్లలేదు. ఇదే అంశంపై విపక్ష కాంగ్రెస్ తీవ్రంగా మండిపడుతోంది.

## అధికార మదంతో విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు :
## ఎన్సీపీ-ఎస్సీపీ నేత




వర్లీ హిట్ అండ్ రన్ కేసుపై ఎన్సీపీ–ఎస్సీపీ నేత జితేంద్ర అవద్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇది చాలా తీవ్రమైన అంశమని, అధికారంలో ఉన్న వ్యక్తులు దుందుడుకుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. వారు దేని గురించి కలత చెందడం లేదని చెప్పారు. మహిళను కిలోమీటర్ల దూరం లాక్కెళ్లడం సిగ్గుచేటని, ఘటన అనంతరం నిందితుడు కారును వదిలేసి పరారయ్యాడని అన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం సత్వరమే చర్యలు చేపట్టాలని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే వర్గం శివసేన నేత కుమారుడు మద్యం సేవించి బీఎండబ్ల్యూ కారు డ్రైవ్ చేస్తూ స్కూటర్‌పై వెళ్తున్న భార్యాభర్తలను ఢీకొట్టిన ఘటన కలకలం రేపింది. ఈ ప్రమాదంలో మహిళ మరణించగా ఆమె భర్త గాయపడ్డాడు. కేసు నమోదు చేసిన పోలీసులు పరారీలో ఉన్న శివసేన నేత కుమారుడి కోసం వెతుకుతున్నారు. ఇక ఈ ఘటనపై శివసేన (%ఖదీ%) నేత సంజయ్ రౌత్ స్పందించారు. యూపీలోని వారణాసిలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. మహారాష్ట్ర ప్రభుత్వాన్ని గూండాల ముఠా నడుపుతున్నదని తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు గాడితప్పాయని దుయ్యబట్టారు. మహారాష్ట్రలో శాంతిభద్రతలు సజావుగా సాగితే మిహిర్ షాను అరెస్ట్ చేయాలని సంజయ్ రౌత్ డిమాండ్ చేశారు.

## నెలసరి సెలవులపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు..
## వాటిని కోల్పోతారన్న ధర్మాసనం



ఢిల్లీ: మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవులు కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఈ సమస్యపై పాలసీని రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించాలని కేంద్రానికి సూచించింది. రుతుక్రమ సెలవులు మంజూరు చేయడం వల్ల మహిళలు ఉద్యోగ అవకాశాలు కోల్పోయే అవకాశం ఉందని కోర్టు అభిప్రాయపడింది. వారి శ్రామిక శక్తి కూడా తగ్గిపోతుందని పేర్కొంది. "కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తీసుకోవాల్సిన విధాన నిర్ణయం ఇది. మహిళల కోసం తెచ్చిన విధానాలు అనుకోకుండా వారికి ప్రతికూలంగా మారడం మాకు ఇష్టం లేదు. పిటిషనర్ తమ అభ్యర్థనతో మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖను సంప్రదించాలి. విధానపర నిర్ణయాల్లో మేం జోక్యం చేసుకోలేం" ధర్మాసనం పేర్కొంది.

పిటిషన్ ఏంటంటే..

దేశంలో బిహార్ 1992 నుంచే అక్కడి ప్రభుత్వ మహిళ ఉద్యోగులకు రెండు రోజుల నెలసరి సెలవును ఇస్తోంది. ఈ మధ్యే కేరళ ప్రభుత్వం కూడా పాఠశాల, కళాశాల విద్యార్థినులకు మూడు రోజుల సెలవులు ప్రకటించింది. ఈ విధానాన్ని దేశమంతా అమలు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కొందరు సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ జరిపి తీర్పు వెలువరించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఫ్రేమ్ వర్క్ రూపొందించి నిర్ణయం తీసుకోవాలని సూచించింది.

## మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన
## జార?ండ్ మాజీ సీఎం చంపై సోరెన్



రాంచీ: జార?ండ్ మాజీ సీఎం చంపై సోరెన్ మళ్లీ మంత్రి అయ్యారు. హేమంత్ సోరెన్ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్నారు. చంపై సోరెన్‌తోపాటు మరో పది మంది నేతలతో మంత్రులుగా జార?ండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. సీఎం హేమంత్ సోరెన్‌తో సహా 12 మంది సభ్యుల కేబినెట్‌లో కొత్త వారికి చోటు దక్కింది. కాంగ్రెస్‌కు చెందిన జమ్తారా ఎమ్మెల్యే ఇర్ఫాన్ అన్సారీ, మహాగామా ఎమ్మెల్యే దీపికా పాండే సింగ్, జేఎంఎంకు చెందిన లతేహర్ ఎమ్మెల్యే బైదినాథ్ రామ్ మంత్రులుగా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. కాగా, కాంగ్రెస్‌కు చెందిన రామేశ్వర్ ఒరాన్, బన్నా గుప్తాతో పాటు, జేఎంఎంకు చెందిన మిథిలేష్ కుమార్ ఠాకూర్, హఫీజుల్ హసన్, దీపక్ బిరువా, బేబీ దేవి, ఆర్జేడీకి చెందిన సత్యానంద్ భోక్తా తమ మంత్రి పదవులను నిలుపుకున్నారు. మరోవైపు సోమవారం ఉదయం అసెంబ్లీలో విశ్వాస పరీక్షను హేమంత్ సోరెన్ ప్రభుత్వం నెగ్గింది. అయితే ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net